بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5 సంచిక 10

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

05 మార్చి 2020, 09 రజబ్ 1441, హి.ఖ, 05 అమాన్ 1399, హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ الَّذِیۡنَ اشۡتَرَوُا الۡکُفۡرَ بِالۡاِیۡمَانِ لَنۡ یَّضُرُّوا اللّٰہَ شَیۡئًا ۚ وَلَھُمۡ عَذَابٌ اَلِیۡمٌ ۝

''విశ్వాసమునకు బదులు అవిశ్వాసమును కొనిన వారు నిశ్చయముగా అల్లాహ్ కు ఎట్టి నష్టమును కలిగించలేరు. వారికి కఠిన శిక్ష (విధించబడి) యున్నది.)

(ఆలే ఇమ్రాన్: 178).

వ్యతిరేకులు మనపై కలముతో దాడి చేయదలచిన ఈ పరిస్థితులలో మనము వారితో యుద్ధమునకు దిగుట ఎంత అవివేకమగును. ఇటువంటి స్థితిలో సమాధానముగా ఎవరైనా ఇస్లాం నామమున యుద్ధము, జగడమునకు దిగినచో అతడు ఇస్లాంను అపనిందకు గురిచేయు వాడగునని నేను మీకు స్పష్టముగా తెలుపుచున్నాను.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఏ కాలములో మనమున్నామో అందులో బాహ్య యుద్ధము ఏ మాత్రం అవసరం లేదు. ఈ తుది కాలములో ఆధ్యాత్మిక యుద్ధ ఉదాహరణలు చూపవలసిన అవసరమున్నది. ఆధ్యిత్మిక పోటీ ఉద్దేశించబడెను. ఎందుకనగా ఇప్పుడు అంతర్గత మార్గభ్రష్టము, నాస్తికమునకు పెద్ద పెద్ద సామాగ్రి, ఆయుధములు సిద్ధము చేయబడినవి. కనుక వీటిని ఎదురించుటకు ఇటువంటి ఆయుధములే అవసరముండెను. ఇప్పుడు శాంతి, సంధి ఏర్పడిన కాలము. మనకు అన్ని విధాలా సౌఖ్యము, విశ్రాంతి గలదు. స్వతంత్రముగా ప్రతి వ్యక్తి తన మతమును వ్యాపించవచ్చును, ప్రచారము చేయవచ్చును, ఆజ్ఞలను పాటించవచ్చును. ఇస్లాం శాంతికి నమ్మకము కలిగించును, వాస్తవానికి శాంతి, సంధి, సామరస్యమునకు ఇస్లాంమే ప్రతిరూపము. అది ఈ కాలములో శాంతి, స్వతంత్రలో అప్పటి ఆదాహరణలను ఎందుకు చూపదలచును ? కనుక నేటి రోజులలో అదే రెండవ ఉదాహరణ నఅగా ఆధ్యాత్మిక కృషిని చూపవలసిన అవసరమున్నది.

(హల్వా ఎంత తియ్యగున్నను ఒక్క సారి మాత్రమే తినగలరు.)

మరో ముఖ్యమైన విషయమేమనగా ఆ మొదటి ఉదాహరణను కూడ చూపవలసిన అవసరముండెను. అనగా అప్పుడు ధైర్యమును ప్రదర్శించవలసి యుండెను. ఎందుకనగా ఆ కాలములో అది అన్నిటికంటే ప్రియమైన, ఇష్టమైన లక్షణముగా యుండెను. ఇప్పుడు యుద్ధము ఒక కళ రూపమును దాల్చినది. దూరము కూర్చొని కూడ ఒక వ్యక్తి ఫిరంగి, తుపాకి కాల్చవచ్చును. కాని ఆ కాలములో ఖడ్గముల ముందు నిలిచిన వారినే వీరులుగా భావించేవారు. కాని నేటి యుద్ధ కళ పిరికిపందుల వేశమైనది. ఇప్పుడు వీరత్వముతో పనిలేదు. నేడు నూతన యుద్ధ పరికరములు, క్రొత్త ఫిరంగిలు కలిగి యుండి నడిపే యోగ్యత గల వ్యక్తే సఫలమగును. విశ్వాసుల రహస్య వీరత్వమును బహిరంగపరచుటయే ఆ యుద్ధముల లక్ష్యముండెను. అల్లాహ్ కోరినట్లు దానిని ఎంతో ఉత్తమముగా బహిర్గతపరచెను. ఇప్పుడు దాని అవసరము లేదు. ఎందుకనగా ఇప్పుడు యుద్ధము కళ, మోసము, కుట్రగా మారినది. క్రొత్త క్రొత్త యుద్ధ ఆయుధములు, మోసపూరిత కళ ఈ అమూల్యా, గిర్వించదగ్గ నైపుణ్యమును మట్టిలో కలిపినది. ఇస్లాం ఆరంభ కాలములో సంభవించిన రక్షనాత్మక, బాహ్య యుద్ధముల అవసరము ఎందుకొచ్చినదనగా ఇస్లాం సందేశము అందించే వారు నిదర్శనములు, సాక్ష్యములతో సమాధానమిచ్చే బదులు ఖడ్గముతో సమాధానమివ్వబడిరి. అందుకే విధిలేక ఖడ్గమునకు సమాధానము ఖడ్గముతోనే చెప్పబడెను. కాని నేడు ఖడ్గముతో సమాధానమివ్వక కలము, నిదర్శనములతో ఇస్లాంపై విమర్శలు చేయబడును. అందుకే ఈ కాలములో ఖడ్గపు కార్యమును కలముతో తీసుకొని, రచనతో ఎదురించి వ్యతిరేకులను ఓడించదలచెను. కనుక ఇప్పుడు కలమునకు ఖడ్గముతో సమాధానమిచ్చుటకు ప్రయత్నించుట ఎవరికి తగదు. (స్థాయిని గుర్తించని వ్యక్తి అవిశ్వాసి అగును.)

ఇప్పుడు ఖడ్గము కాదు కలము అవసరమున్నది. మన వ్యతిరేకులు ఇస్లాంపై సంధించిన అనుమానములు, వివిధ విజ్ఞాన, కుట్రలతో అల్లాహ్ సత్యమైన ధర్మముపై దాడి చేయదలచిరి. కలముతో కూడిన ఆయుధము ధరించి ఈ సామాన్య విద్యా ప్రగతి మైదానములో దిగి, ఇస్లాం ఆధ్యాత్మిక ధైర్యము, అంతర్గత శక్తి మహిమను చూపాలని అతడు నన్ను సూచించెను. నేనెలా ఈ మైదానములో దిగగలను. ఇది కేవలం అల్లాహ్ అనుగ్రహము. నా లాంటి బలహీన వ్యక్తిచే అతని ధర్మ గౌరవము వ్యక్తమగుటకు అల్లాహ్ ఆశించుట అతని అనుగ్రహమే. నేనొక సారి ఇస్లాం పై వ్యతిరేకులు చేసిన ఆ విమర్శలు, దాడులను లెక్కించినాను. వాటి సంఖ్య నా ఆలోచన, అంచనా ప్రకారము మూడు వేల వరకు చేరినది. ఇప్పుడు ఆ సంఖ్య ఇంకా పెరిగి యుండవచ్చును. మూడు వేల వరకు విమర్శలు ఎదురయ్యే విధముగా ఇస్లాం పునాది ఇంత బలహీనముగా యున్నదని ఎవరు ఊహించకూడదు. ఈ విమర్శలు అవివేకుల, బుద్ధిహీనుల దృష్టిలో విమర్శలు. నేను మీకు సత్యముగా తులుపునదేమనగా నేను ఈ విమర్శలను లెక్కించిన చోటనే ఈ విమర్శలలో అరుదైన సత్యనిదర్శనములున్నవని గమనించినాను. అవి అవివేకము వలన విమర్శకులకు కనిపించలేదు. వాస్తవానికి అంధుడైన విమర్శకుడు వచ్చి నిలిచిన చోటనే సత్యముల, జ్ఞానముల రహస్య నిధి యుండుట అల్లాహ్ పరిజ్ఞానము.

సమాధి చేయబడిన నిధులను వ్యక్తపరచుటకు, ఈ కాంతివంతమైన వజ్రములపై విసరబడిన అపవిత్ర, మలినమైన బురదతో కూడిన విమర్శలకు సమాధానమిచ్చుటకు అల్లాహ్ నన్ను పంపెను. పవిత్ర ఖుర్ఆన్ గౌరవమును ప్రతి దుష్టమైన శత్రువు విమర్శ మచ్చ నుండి పవిత్రము, పరిశుద్ధము చేయుటకు అల్లాహ్ ఇప్పుడు ఎంతో ఉత్సాహముతో యున్నాడు.

వ్యతిరేకులు మనపై కలముతో దాడి చేయదలచిన ఈ పరిస్థితులలో మనము వారితో యుద్ధమునకు దిగుట ఎంత అవివేకమగును. ఇటువంటి స్థితిలో సమాధానముగా ఎవరైనా ఇస్లాం నామమున యుద్ధము, జగడమునకు దిగినచో అతడు ఇస్లాంను అపనిందకు గురిచేయు వాడగునని నేను మీకు స్పష్టముగా తెలుపుచున్నాను. ఉద్దేశము లేకుండానే, అనవసరముగా ఖడ్గము లేపుట ఇస్లాం ఉద్దేశము లేకుండెను. యుద్ధముల తీరు ఇప్పుడు కళగా మారినందున ధార్మికముగా లేవు. వీటి ఉద్దేశములు ప్రాపంచికమైనవి. కనుక విమర్శకులకు సమాధానమిచ్చే బదులు ఖడ్గము చూపుట ఎంత దౌర్జన్యమగును. కాలముతో పాటు ఇప్పుడు యుద్ధ తీరు మారినది.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

మసీహ్ మౌవూద్ దినోత్సంను పురస్కరించుకొని చదువగలరు.

నేడు ఇక్కడ సూర్య గ్రహణము సంభవించినది. ఈ సందర్భమున ప్రత్యేకముగా దుఆలు, ఇస్తిఘ్ఫార్, దాన, ధర్మములు, నమాజ్ చేయాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. *(సహీ బుఖారి కితాబుల్ కుసూఫ్ ఫి బాబిస్సలాతి ఫీ కూసుఫిష్షంసి, హదీస్:1044, సహీ ముస్లిం కితాబుల్ కుసూఫి వ సలాతిహి బాబ్ జికున్నిదాయి బిసలాతిల్ కుసూఫి .... హదీస్:2117).*

ఎక్కడెక్కడ గ్రహణము సంభవించునని సమాచారము వచ్చినదో అక్కడక్కడ గ్రహణ నమాజ్ చేయాలని ఆదేశించనైనది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతి ప్రకారము మేము కూడ ఇక్కడ గ్రహణ నమాజ్ చదివినాము. *(సహీ బుఖారి కితాబుల్ కుసూఫి ఫి బాబి సలాతిన్నిసాయి మఅరిజ్రాలి ఫిల్కుసూఫి హదీస్:1035).*

సూర్య, చంద్ర గ్రహణము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు మసీహ్ మౌవూద్ ఆగమన చిహ్నములలో ఒక గొప్ప చిహ్నము. అల్లాహ్ కృపానుసారము తూర్పు, పడమరలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను బలపరచుటకు సంభవించినది. ఈ విధముగా గ్రహణ సంకేతమునకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి జమాఅత్‌తో ప్రత్యేక సంబంధము గలదు.

నేటి గ్రహణమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ చిహ్నముగా పేర్కొనలేము. సంభవించే గ్రహణములు అల్లాహ్ చిహ్నములలో ఒక చిహ్నము. కాని ప్రత్యేకించలేము. ఈ గ్రహణము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరణ చిహ్నముగా సంభవించిన గ్రహణము వైపు మన దృష్టిని తప్పక మరల్చును. నేడు శుక్రవారము. శుక్రవారమునకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో ప్రత్యేక సంబంధము గలదు. మరల ఇది మార్చి నెల. ఇదే నెలలో మూడు రోజుల తర్వాత 23 మార్చి అనగా మసీహ్ మౌవూద్ దినోత్సవము వచ్చును. ప్రకటన కూడ చేసిరి. అనగా ఈ నెల, ఈ రోజు, ఈ గ్రహణము వివిధ రూపములలో జమాఅత్ చరిత్రను గుర్తు చేయును. కనుక గ్రహణ నమాజ్ ఖుత్బా కొరకు వివిధ సూచనలు సేకరించినప్పుడు జుమా ఖుత్బాలో కూడ గ్రహణము గురించి ప్రస్తావించాలని భావించితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూర్య, చంద్ర గ్రహణము భవిష్యవాణి (వాస్తవానికిది ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి) గురించి వారి (అ) పలు పంక్తులను ప్రవేశపెట్టాలని లేదా ఒకటి రెండు పంక్తులను ప్రవేశపెట్టాలని ఊహించినాను. ఈ గ్రహణమును చూచి జమాఅత్‌లో చేరి, తమ విశ్వాసమును మెరుగుపరుచుకున్న అనుచరుల పలు సంఘటనలను కూడ వినిపింతును.

నేను చెప్పినట్లు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ గ్రహణములకు చాలా ప్రాముఖ్యత నిచ్చిరి. అందుకే వారి జీవితములో ఒక్క సారి గ్రహణము సంభవించినను, దాని గురించి అనేక హదీసులు గలవు. మొదట ఒక్క హదీసును నేను తెలిపెదను.

హజ్రత్ అస్మా రజియల్లాహు అన్‌హా ఇట్లు ఉల్లేఖించిరి. సూర్య గ్రహణము సంభవించినప్పుడు నేను హజ్రత్ ఆయిషా (రజి) వద్దకు రాగా ఆమెను నమాజ్ చదువుచున్నట్లు నేను చూచినాను. ప్రజలకు ఏమైనది ? ఇప్పుడు నిలబడి నమాజ్ చదువుచున్నారని నేనన్నాను. హజ్రత్ ఆయిషా (రజి) ఆకాశము వైపు సంజ్ఞ చేసి సుబ్హానల్లాహ్ అనిరి. ఏదైనా సంకేతము గలదా ? అని నేను ప్రశ్నించినాను. వారు తల వూపి సంజ్ఞతో అవునని అనిరి. అస్మా ఇట్లనిరి. నేను కూడ నిలబడితిని. తుదకు నేను స్పృహ తప్పిపోయినాను. (అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివించిన నమాజ్ చాలా సుదీర్ఘమై యుండెను.) నేను స్పృహ తప్పి పోయే స్థితి ఏర్పడినప్పుడు నేను నా తలపై నీరు పోసుకున్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ ముగించి అల్లాహ్ స్మరణ, ప్రశంసలో నిమగ్నమైరి. అనతంరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేనింతకు ముందు చూడని ప్రతి వస్తువును ఇక్కడ నిలబడిన స్థితిలో చూచినాను. తుదకు స్వర్గము, అగ్నిని కూడ. దజ్జాల్ మోసము వలె లేదా దానిని పోల్చిన విధముగా మీరు సమాధులలో పరీక్షించబడుదురని నాకు దైవవాణి అందినది.

ఇంకా ఇట్లనిరి. మీలో నుండి ఒక వ్యక్తిని తీసుకొచ్చి ఇట్లు ప్రశ్నించబడును. ఈ వ్యక్తి అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి నీకేమి తెలుసు. విశ్వాసుడు లేదా నమ్మకము గల వాడు (ఈ రెండింటిలో ఏదో ఒక పదము వాడినారని అస్మా తెలిపినారు.) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త అని అనును. మీరు మా వద్దకు సంకేతములు, మార్గదర్శనము తీసుకొని వచ్చిరి. మేము తమరిని స్వీకరించి, విశ్వసించి, తమరిని అనుసరించినాము. నీవు మధురమైన నిద్రను ఆస్వాదించమని అతనితో అనబడును. నీవు నిశ్చయముగా విశ్వాసివని మాకు తెలుసు. దాంబికుడు లేదా అనుమానము గల వాడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి వీరు ఎవరో నాకు తెలియదు, వారొక ఒక విషయము చెప్పినట్లు ప్రజలతో నేను విని, నేను కూడ అవునని అన్నానని అనును. *(సహీ బుఖారి కితాబుల్ కుసూఫి ఫి బాబి సలాతిన్నిసాయి మఅరిజ్రాలి హదీస్:1035).*

ఇంకను వారిట్లనిరి. ఇది అల్లాహ్ చిహ్నములలో ఒక చిహ్నము. ఒకరి జీవితము, మరణముతో దీనికి ఎలాంటి సంబంధము లేదు. ఇందులో దుఆ చేయవలెను, పశ్చత్తాపపడవలెను. *( సహీ ముస్లిం కితాబుల్ కుసూఫి వ సలాతిహి బాబ్ జికున్నిదాయి బిసలాతిల్ కుసూఫి హదీస్ : 2117).*

ఇప్పుడు చంద్ర, సూర్య గ్రహణము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తిని ప్రవేశపెట్టెదను.

"చిహ్నము తర్వాత చిహ్నము ప్రత్యక్షమగుచున్నను మౌల్వీలు సత్యమును స్వీకరించే వైపు దృష్టి సారించనందుకు నాకు ఆశ్చర్యము కలుగుతుంది. ప్రతి మైదానములో అల్లాహ్ వారికి ఓటమి కలిగించుచున్నాడని కూడ వారు చూడరు. ఏదేని ఒక దైవ బలపరచు సంకేతము వారి పక్షమున కూడ పూర్తి కావాలని వారు ఎంతో ఆశపడుచున్నారు. కాని బలపరిచే బదులు దిన దినము వారి అవమానము, అసఫలము అగుట నిరూపితమగుచున్నది. (అనగా వారి దురదృష్టము, అసఫలము ఋజువగుచున్నది.) కాలజ్ఞానుల ద్వారా వ్యాపించిన వార్తల ప్రకారము వర్తమాన రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు మహ్దీ, మసీహ్ ప్రకటితునిగా ఈ ఒక్క వ్యక్తే మైదానములో నిలిచి యున్నాడు, ప్రజలు అతని వైపు మొగ్గు చూపుతారేమోనని మౌల్వీల హృదయములలో అందోళన మొదలయ్యెను. అప్పుడు ఈ సంకేతమును దాచి పెట్టుటకు ప్రథమముగా ఈ రమజాన్‌లో చంద్ర, సూర్య గ్రహణము సంభవించదు, వారి ఇమామ్ మహ్దీ ప్రభవించినప్పుడు సంభవించునని కొందరు ప్రచారము చేయడం మొదలు పెట్టిరి. రమజాన్‌లో చంద్ర, సూర్య గ్రహణము సంభవించిన తర్వాత ఈ చంద్ర, సూర్య గ్రహణము హదీస్ ప్రకారము సంభవించలేదని సాకులు చెప్పిరి. ఎందుకనగా హదీసులలో చద్రునికి మొదటి రాత్రి గ్రహణము, సూర్యునికి మధ్య రాత్రి గ్రహణము సంభవించునని యున్నది." ఇట్లనిరి. "వాస్తవానికి ఈ సూర్య, చంద్ర గ్రహణములో చంద్రునికి 13వ తేదీన రాత్రి గ్రహణము పట్టగా సూర్యునికి 28వ రోజున గ్రహణము పట్టినది.హదీసులో మాసపు మొదటి రాత్రి ఉద్ధేశించబడలేదు, ఎందుకనగా మొదటి రాత్రిని **ఖమర్** అనరు. దానిని **హిలాల్** అందురు. హదీసులో **ఖమర్** పదము కాక **హిలాల్** అను పదము తెలుపబడెనని నచ్చజెప్పబడెను. హదీసు భావమేమనగా చంద్రునికి చంద్ర గ్రహణ రాత్రులలోని మొదటి రాత్రి గ్రహణము సంభవించును. అనగా మాసములోని 13వ రాత్రి. సూర్యునికి మధ్య రోజు గ్రహణము సంభవించుననగా సూర్య గ్రహణ తేదీలలోని మధ్య తేదీ 28వ తేదీన గ్రహణము పట్టును. అప్పుడు ఈ అవివేక మౌల్వీలు ఈ వాస్తవమైన భావమును విని తలదించుకొనిరి. అనంతరం హదీసు కథకులలో ఒక వ్యక్తి మంచి వ్యక్తి కాదని నిస్సిగ్గుగా మరో సాకు వెతికిరి. (అనగా హదీసును తెలిపిన వ్యక్తులలో ఒక వ్యక్తి మంచి వాడు కాదు.) హదీసులోని భవిష్యవాణి పూర్తయినందున ఈ ఖచ్చితమైన సంఘటన హదీసు స్వచ్ఛతకు ఒక నిదర్శనమైనది. కనుక సందేహమున ఏర్పడిన విమర్శకు ఎలాంటి స్థానము లేదని సూచించబడెను. అనగా భవిష్యవాణి పూర్తయి అదొక సత్యవంతుని వాక్యమని సాక్ష్యమిచ్చుచున్నది. అతడు సత్యవంతుడు కాదు, అసత్యుడని అనుట స్పష్టమైన విషయములను తిరస్కరించుట అగును. సదా ముహద్దిసుల నియమమేనగా నమ్మకమును సందేహము రద్దు చేయలేదని అందురు. భవిష్యవాణి తన భావన ప్రకారము ఒక మహ్దీ ప్రకటితుని కాలములో పూర్తి అగుట ఎవరి నోట ఆ వాక్యములు వెలువడినవో అతడు సత్యమే పలికినాడని నమ్మకము కలిగించుచున్నది. అతని (కథకుని) వ్యవహారములో మాకు అనుమానమున్నదని అనుట ఒక సందేహమే. ఎప్పుడైనా అసత్యుడు కూడ నిజము చెప్పునా. (అనగా అసత్యుడు కూడ ఎప్పుడైనా సత్యము పలుకవచ్చునా) ఇంకా ఈ భవిష్యవాణి మరి కొన్ని విధాలుగా కూడ ఋజువైనది. హనఫీలలోని కొందరు మహానులు దీనిని వ్రాసినారు. కనుక నిరాకరించుట న్యాయము కాదు, మొండితనమగును. ఈ ఆశ్చర్యకర సమాధానములు విని ఈ హదీసు సరియైనదే అని వారు ఒప్పుకొనక తప్పలేదు. అయినను త్వరలోనే ఇమామ్ మహ్దీ ప్రభవించును, (9వ పేజిలో )

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరుని పేరు హజ్రత్ అబూతల్హా రజి. హజ్రత్ అబూతల్హా రజి అసలు పేరు జైద్. వీరు అన్సార్ తెగ ఖజ్రజ్‌నకు చెందినవారు. వీరు ఆ తెగకు నాయకునిగా వుండేవారు. వీరు తమ ఉర్ఫ్ అబూతల్హా రజి. పేరుతో ఎక్కువ ప్రసిద్ధి చెందారు. హజ్రత్ అబూతల్హా రజి తండ్రి పేరు సొహైల్ బిన్ అస్వద్ కాగా తల్లి పేరు ఉబాదహ్ బిన్త్ మాలిక్. హజ్రత్ అబూ తల్హా రజి బైఅతె అఖ్బా సానియా సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమున బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. వీరు బదర్ యుద్ధంతో పాటు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఇరత యుద్ధములన్నిటిలో పాల్గొను అనుగ్రహము పొందిరి.

ఉహద్ యుద్ధము సంభవించినప్పుడు ప్రజలు ఓటమి చెంది నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరమైరి. హజ్రత్ అబూతల్హా రజి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముందట తన ఢాలుతో గాంభీరముగా నిలబడిరి. హజ్రత్ అబూతల్హా రజి చాలా గట్టిగా విల్లును లాగి బాణము వదిలేవారు. వారు ఆ రోజు రెండు లేదా మూడు విల్లులను విరగ్గొట్టిరి. అనగా వారు గట్టిగా లాగి బాణాలు వదలడం వలన ఆ విల్లులు విరిగిపోయేవి.

హజ్రత్ అబూ తల్హా రజి ఒకే ఢాలుతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడినారు. హజ్రత్ అబూ తల్హా రజి చాలా మంచి విల్లుకారులు. వారు బాణము విసిరినప్పుడు నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వంగి ఆ బాణము ఎక్కడ పడినదో చేసేవారు.

ఖిలాను గెలుచుకున్న తరువాత హజ్రత్ సఫియా రజి దహియా రజి భాగమునకు వచ్చిరి. అనుచరులు, అనేక మంది అనుచరులు, ఒక అనుచరుడు కాదు, అనేక మంది అనుచరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి సఫియా రజి గారిని గూర్చి పొగుడ్తూ, వారి ప్రత్యేకతలను గూర్చి వివరించిరి. ఆపై స్థానము, గౌరవం ప్రకారముగా హజ్రత్ సఫియా రజి మీ కొరకు చాలా అనుగుణమైన వారని, వారిని వివాహం చేసుకొమ్మని హుజూర్ (స)ను అనుచరులు కోరిరి. ఆ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ దహియా రజి వద్దకు సందేశము పంపిరి. ఆపై ఏడుగురు సేవకులకు బదులుగా హజ్రత్ సఫియా రజిను కొనుగోలు చేసి వారిని ఉమ్మే సులైమ్ రజి కు అప్పగించిరి.

నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. హజ్రత్ అబూ తల్హా రజి ధ్వని మొత్తం సైన్యములో అధికముగా వినిపించేది. మరికొన్ని కథనములలో వంద మంది లేక వెయ్యి మంది అని కూడ ప్రస్తావన గలదు. అనగా వారి పలుకు చాలా లాషి (బిగ్గర)గా యుండెడిది.

హజ్రత్ అబూతల్హా రజి. నకు మరో సత్కారము కూడ లభించినది. అనగా ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఒక కుమార్తె మృతి చెందగా ఆమెను సమాధి చేయుటకు సమాధిలో దిగి కుమార్తె పవిత్ర దేహమును సమాధిలో దించిరి.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లనిరి. నేను హజ్రత్ అబూతల్హా రజి. అన్సారి, హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్, హజ్రత్ ఉబై బిన్ కాబ్‌నకు మద్యము పోస్తుంటిని. ఇంతలోనే ఒక వ్యక్తి మద్యము నిషేధించ బడెనని ప్రకటించెను. హజ్రత్ అబూతల్హా రజి. అతని మాట వినగానే ఇట్లనిరి. ఓ అనస్! ఈ కుండలను పగుల గొట్టుము. నేను ఆ కుండల క్రింద భాగమున రాయి కొట్టి వాటిని పగులగొట్టితినని హజ్రత్ అనస్ అనిరి.

సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ.31 జనవరి 2020 ( 31 సులహ్ 1399 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు నేను ప్రస్తావించనున్న అనుచరుని పేరు హజ్రత్ అబూతల్హా రజి. హజ్రత్ అబూతల్హా రజి అసలు పేరు జైద్. వీరు అన్సార్ తెగ ఖజ్రజ్‌నకు చెందినవారు. వీరు ఆ తెగకు నాయకునిగా వుండేవారు. వీరు తమ ఉర్ఫ్ అబూతల్హా రజి. పేరుతో ఎక్కువ ప్రసిద్ధి చెందారు. హజ్రత్ అబూతల్హా రజి తండ్రి పేరు సొహైల్ బిన్ అస్వద్ కాగా తల్లి పేరు ఉబాదహ్ బిన్త్ మాలిక్. హజ్రత్ అబూ తల్హా రజి బైఅతె అఖ్బా సానియా సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమున బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. వీరు బదర్ యుద్ధంతో పాటు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఇరత యుద్ధములన్నిటిలో పాల్గొను అనుగ్రహము పొందిరి. హజ్రత్ అబూ ఉబైదాహ్ బిన్ జర్రాహ్ రజి ప్రస్థానం చేసి మదీనాకు వచ్చినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరియు హజ్రత్ అబూ తల్హాకు మధ్య సోదర బాంధవ్యం ఏర్పాటు చేశారు. హజ్రత్ అబూతల్హా రజి గోధుమ రంగు, మధ్యస్తు ఎత్తు కలిగి వుండేవారు. వారెన్నడును తలకు గాని, గడ్డానికి గాని రంగు వేసుకోలేదు. ( ఉసదుల్ ఘూభా, సంపుటి 5, పుట 183,184, అబూ తల్హా అన్సారి రజి సంపుటి 2, పుట 150, జైద్ బిన్ సుహైల్ రజి దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 2003)

వారి వెంట్రుకలు ఏ రంగులో ఉండేవో వాటిని అదే రంగులో ఉంచేవారు.

హజ్రత్ అనస్ రజి హజ్రత్ అబూతల్హా రజి కు రబీబ్ అగుదరు. అనగా వారి భార్య మొదటి భర్తకు పుట్టిన కుమారుడు. హజ్రత్ ఉమ్మె సులైమ్ రజి మొదటి భర్త పేరు మాలిక్ బిన్ నజర్ కాగా వారు మృతి చెందిన తర్వాత హజ్రత్ అబూతల్హా రజి తో వారి వివాహమయ్యెను. వారికి అబ్దుల్లాహ్, ఉమైర్‌లను కుమారులు జన్మించారు. (అల్ ఇస్తియాబ్ ఫి అమరుఫతు స్హబ, సంపుటి 2, పుట 124, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్, 2010) (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 383, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (ఉమ్దతుల్ ఖారి, షరహ్ సహి బుఖారి, కితాబుస్సలాత్, సంపుటి 4, పుట 124 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబూ తల్హా రజి ఉమ్మె సులైమ్‌నకు వివాహ సందేశము పంపిరి. అందుకు ఉమ్మే సులైమ్ రజి గారు, అల్లాహ్ ప్రమాణముగా! మీ లాంటి వ్యక్తి వివాహ సందేశమును నేను తిరస్కరించ లేను. కాని మీరు అన్యారాధకులు కాగా, నేను ముసల్మాను మహిళను, ఇది సునన్ నిసాయికి చెందిన కథనము. నేను ముసల్మాను మహిళను. కావున మీమ్ములను వివాహం చేసుకోవడం నాకు ధర్మబద్ధము

కాదు. ఒకవేళ మీరు ఇస్లాం స్వీకరించినచో ఇదే నా మెహెర్ (శుల్కము) అగును. ఇది తప్ప నేను మరేమి అడగనని ఉమ్మె సులైమ్ రజి సమాధాన మిచ్చిరి. ఫలితముగా హజ్రత్ అబూతల్హా రజి ఇస్లాంను స్వీకరించిరి. వారి ఇస్లాం స్వీకరణయే వారి మెహెర్‌గా భావించబడెను. హజ్రత్ సాబిత్ రజియల్లాహు అన్‌హు ఇట్లనేవారు. నేను ముసల్మాను మహిళలో ఇప్పటి వరకు ఎవరని గురించి కూడ ఉమ్మె సులైమ్ మాదిరిగా తన మెహెర్‌ను ఇంత గౌరవప్రదంగా చేసుకున్నట్లు వినలేదు. (సునన్ నిసాయి, కితాబు న్నిఖాహ్, బాబ్ తజ్‌వీజ్ అలల్ ఇస్లామీ హదీస్ 3341).

హజ్రత్ అబూ తల్హా రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బదర్ యుద్ధములో పాల్గొన్నారు. ఈ విషయమును గూర్చి హజ్రత్ అబూ తల్హా రజి ఇలా తెల్పిరి. బదర్ యుద్ధము రోజున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల 24 మంది నాయకుల గురించి ఆదేశించినందున వారిని ఒక పాడుబడిన బావిలో పడవేయబడెను. హుజూర్ సల్లం ఏ తెగపైనైన విజయము సాధించినచో అక్కడ మూడు రాత్రులు బస చేసేవారు. ఇదే విధంగా బదర్‌లో కూడ బస చేసిరి. మూడవ రోజు గడిచిన తర్వాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటెపై కూర్చోనుటకు ఏర్పాట్లు చేయమని ఆదేశించిరి. అందుకు హుజూర్(స) గారి ఒంటేపై కూర్చొనుటకు తగిన ఏర్పాట్లు చేశారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహుఅలైహి వసల్లం బయలు దేరినారు. హుజూర్ (స) అనుచరులు కూడ హుజూర్ (స) బయలు దేరినారు. హుజూర్ (స) ఏదో ఒక ప్రత్యేక కార్యక్రమము తలపెట్టుటకు బయలు దేరినారని అనుచరులు భావించిరి. కాని హుజూర్ (స) ఆ 24 మంది నాయకులను పడవేసిన అదే పాడుబడిన బావి వద్దకు వారు చేరుకొని దాని అంచుపై నిబలడిరి. అది పూడ్చుబడింది. హుజూర్ (స) వారు వారి పేర్లు, వారి తండ్రుల పేర్లుతో ఓ ఫలానా వ్యక్తి కుమారుడా! ఓ ఫలానా వ్యక్తి కుమారుడా! అని పిలిచిరి. మీరు అల్లాహ్, అతని ప్రవక్తకు విధేయులైనచో మీకు ఇప్పుడు సంతోషము కలుగెడిది. ఎందుకనగా మా అల్లాహ్ మాతో చేసిన వాగ్దానమును మేము నిజమైనట్లు పొందితిమి. మీ దేవుడు మీతో చేసిన వాగ్దానమును మీరు నిజమైనట్లు పొందితిరా? అని వారిని ప్రశ్నించసాగిరి. అసందర్భమును గూర్చి అబూ తల్హా రజి ఇలా తెల్పిరి. అప్పుడు హజ్రత్ ఉమర్ రజి ఓ రసూలుల్లాహ్! ప్రాణాలు కోల్పోయిన ఈ శవములతో మీరేమి మాట్లాడుచున్నారు? అని ప్రశ్నించగా, అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరి చేతిలో ముహమ్మద్ ప్రాణమున్నదో అతని ప్రమాణముగా తెల్పుచున్నాను. నేను అడిగిన ప్రశ్నలను మీరు వీరి కంటే ఎక్కువగా నా ద్వారా వినడం లేదని సమాధాన మిచ్చిరి. అనగా వారి దుర్భర అంతము ఇలా యున్నదని అల్లాహ్ తఆలా వారికి వినిపించుచున్నాడు. (సహి బుఖారి కితాబుల్ మఘాజి, బాబ్ ఖతలుఅబి జహల్ హదీస్ 3976).

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించిరి. ఉహద్ యుద్ధము సంభవించినప్పుడు ప్రజలు ఓటమి చెంది నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దూరమైరి. హజ్రత్ అబూతల్హా రజి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముందట తన ఢాలుతో గాంభీరముగా నిలబడిరి. హజ్రత్ అబూతల్హా రజి చాలా గట్టిగా విల్లును లాగి బాణము వదిలేవారు. వారు ఆ రోజు రెండు లేదా మూడు విల్లులను విరగ్గొట్టిరి. అనగా వారు గట్టిగా లాగి బాణాలు వదలడం వలన ఆ విల్లులు విరిగిపోయేవి. ఎవరైన బాణాల సంచిని తనతో పాటు తీసుకెళ్ళుచున్నచో ఆ సంచిని అబూ తల్హా రజికు ఇవ్వమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఆదేశించేవారు. అనగా వారు చాలా అనుభవజ్ఞులు కావున మీ బాణాలు కూడ వీరికే ఇవ్వమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేసేవారు. ఆ సమయంలో వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుట నిలబడి యుండిరి. హజ్రత్ అనస్ రిజ ఇలా తెల్పిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తలెత్తి ప్రజలను చూసినప్పుడు హజ్రత్ అబూతల్హా రజి , యా అబి అంత వ ఉమ్మి యా రసూలల్లాహి, లా యుసిబుక సహమున్, నహరి దూన నహరిక అనగా నా తల్లిదండ్రులు మీ కొరకు త్యాగమగు దురు గాక! మీరు తలెత్తి చూడకండి. లేనిచో ఏదో ఒక బాణము వచ్చి మీకు తగిలే అవకాశముంది. నా యద మీ యదకు అడ్డుగా వున్నది.

(సహి బుఖారి కితాబుల్ ముఘాజి,బాబ్.... హదీస్ 4064) (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 384-385, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1990).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబూ తల్హా రజి ఒకే ఢాలుతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడినారు. హజ్రత్ అబూ తల్హా రజి చాలా మంచి విల్లుకారులు. వారు బాణము విసిరినప్పుడు నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వంగి ఆ బాణము ఎక్కడ పడినదో చేసేవారు. ఇది బుఖారి హదీస్. ఇంతకు ముందు ప్రస్తావించినది కూడ బుఖారికి చెందినదే.

ఉహద్ యుద్ధము సందర్భమున హజ్రత్ అబూతల్హా రజి ఈ పద్యము చదివేవారు.

وجهي لوجهك الوقاء ونفسي لنفسك الفداء

అనగా మీ ముఖమును రక్షించుటకు నా ముఖమున్నది. మీ ప్రాణమును రక్షించుటకు నా ప్రాణము అర్పిస్తున్నాను.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, అనస్ బిన్ మాలిక్ హదీస్ 13781, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించిరి. నేను ఖైబర్‌కు ప్రయాణించు వేళ నాకు సేవలు చేయుటకు నీ కుమారులలో ఒకరిని నాకు తోడుగా పంపుమని నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ తల్హాకు ఆదేశించిరి. అందుకు హజ్రత్ అబూ తల్హా రజి ఒంటేపై నన్ను అనగా హజ్రత్ అనస్ (రజి)ను కూర్చోబెట్టినాడు. హజ్రత్ అనస్ రజి మరల ఇట్లు తెల్పిరి. ఆ సమయంలో నేను బాల్య దశలో నుండి యవ్వన దశలోకి అడుగుపెట్టుచున్నాను. అలా నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సేవలు చేసేవాడిని. హుజూర్ (స) సవారి పైనుండి క్రిందికి దిగునప్పుడు ప్రతిసారి ఈ దుఆను చదువుచుండగా నేను వినేవాడిని. అల్లాహుమ్మా ఇన్ని అవూజు బికా మినల్ హమ్మి వల్ హజని వల్ అజ్‌జి వల్ కసలి వల్ బుఖ్‌లి వల్ జుబ్‌ని వ జల ఇద్దీని వ ఘలబతిర్రిజాలి అనగా ఓ నా అల్లాహ్! నేను బాధల నుండి, దు:ఖాల నుండి అత్యూత్సాహం నుండి అలసత్వం నుండి లోభితనం నుండి పిరికి తనం నుండి అప్పుల నుండి ప్రజల కఠినత్వం నుండి నీ ఆశ్రయంను పొందాలను కుంటున్నాను. (సహి బుఖారి కితాబుల్ జిహాద్ వల్ యసీర్ బాబ్ మిన్ ఘజ్వ సబిల్ ఖదమతి హదీస్ 2893).

మరొక కథనములో ఈ విధముగా గలదు. దీనిని కూడ హజ్రత్ అనస్ రజియే ఉల్లేఖించాడు. పైన తెల్పినది కూడ బుఖారికి చెందిన కథనమే, ఇది కూడ బుఖారి కి చెందిన కథనమే. హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా వచ్చినప్పుడు వారికి సేవకులెవరు లేకుండెను. హజ్రత్ అబూతల్హా రజి నా చెయ్యి పట్టుకొని, నన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకొనివచ్చి, ఓ దైవ ప్రవక్తా! అనస్ చాలా బుద్ధి మంతుడు. ఇతడు మీకు సేవలు చేయును అని విన్నవించుకొనిరి. హజ్రత్ అనస్ రజి ఇట్లనేవారు. కావున నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రయాణములో మరియు ఇంట్లో సేవలందించేవాడిని. నేను చేసిన ఏ పనిని కూడ హుజూర్ (స) నీవు ఈ పనిని ఇలా ఎందుక చేశావు అని గాని, లేదా ఏదేని పని చేయకున్నచో నీవు ఆ పనిని ఎందుకు చేయలేదని కాని ఏనాడు మందలించలేదు. అనగా ఏనాడు నా పనిపై మందలించలేదు.

(సహి బుఖారి కితాబుల్ వసాయా, ...హదీస్ 2768)

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి మరల ఇలా ఉల్లేఖించిరి: నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా-మదీనాకు మధ్యలో వున్న అస్ఫాన్ ప్రాంతము నుండి తిరిగి వస్తున్న సమయంలో మేము హుజూర్ (స) వెంట ఉన్నాము. ఆసమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఒంటెపై కూర్చున్నారు. హుజూర్ (స) హజ్రత్ సఫియా బిన్తె హుయ్యిను తమ వెనుక కూర్చొబెట్టుకొనిరి. హుజూర్ (స) ఒంటె తట్టు తగిలి నందున తుళ్ళినది, ఫలితముగా వారిరువురు క్రింద పడిపోయిరి. ఈ సంఘటనను చూచిన హజ్రత్ అబూతల్హా రజి తక్షణమే తమ ఒంటె నుండి దూకి యా రసూలల్లాహ్! నేను మీ కొరకు నేను త్యాగమగుదును గాక! అనిరి. అందుకు ముందుగా స్త్రీలను రక్షించమని హుజూర్ సల్లం

ఆదేశించిరి. హజ్రత్ అబూ తల్హా రజి తన ముఖముపై దుప్పటిని కప్పుకొని హజ్రత్ సఫియా (రజి) వద్దకు చేరుకొనిరి. ఆపై ఆ దుప్పటిని హజ్రత్ సఫియా (రజి)పై వేసి వారిని లేపిరి. అనగా వారికి ముసుగు పట్ల అంత బాధ్యతగా వ్యవహరించేవారు. ఆ తరువాత వారిరువురు మరల ప్రయాణం ప్రారంభించుటకు వారి సవారీలను సిద్దము చేసిరి. అప్పుడు మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా చేరుకునేంత వరకు చుట్టు రక్షణగా ఉన్నాము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ఎత్తైన ప్రాంతాములోకి ప్రవేశించగానే, ఆయిబూన, తాయిబూన, అబిదూన లిరబ్బినా హామిదూన అని పలికిరి. అనగా మేము తిరిగి వచ్చాము. మేము మా ఆరాధ్య దైవంతో ప్రాయాశ్చిత్తం చేసుకునేవారము. తమ సంరక్షకుడిని ఆరాధించేవారము. మా ప్రభువును స్తోత్రించువారము. హుజూర్ (స) మదీనాలో చేరునంత వరకు ఈ పదాలనే ఉచ్చరించారు. (సహి బుఖారి కితాబుల్ జిహాద్ వ యసీర్ ,..... హదీస్ 3085) (ఉ ఘాతుల్ హదీస్ సంపుటి 3, పుట 172, అల్లామా వహీదుజ్జామాన్ నూమాఅని, కుతుబ్ఖాని లాహోర్ 2005)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు ఈ సంఘటనను గూర్చి తెల్పుచూ ఇట్లు వ్రాసిరి. “ ఒకసారి హుజూర్ (స) ఖైబర్ యుద్ధము నుండి తిరిగి వస్తున్న సమయంలో హుజూర్ (స) గారి సతీమణి హజ్రత్ సఫీయా రజియల్లాహు అనుహా కూడ హుజూర్ (స)తో పాటు ఉండిరి. మార్గ మధ్యంలో ఒంటె త్రుళ్ళిపోయింది. అందువలన హుజూర్ (స) మరియు హజ్రత్ సఫియా (రజి) ఇరువురు క్రిందపడి పోయారు. హజ్రత్ అబూ తల్హా అన్సారి (రజి) ఒంటే హుజూర్ (స) వెనుకాలే వస్తుండెను. కావున వారు రజి వెంటనే తమ ఒంటేపై నుండి క్రింది దూకి హుజూర్ (స) వద్దకు చేరుకొని, ఓ రసూలుల్లాహ్! నా ప్రాణము మీకు అంకితమగును గాకా! మీకు ఏమైన దెబ్బలు తగిలాయా? అని ప్రశ్నించిరి. అబూతల్హా రజి హుజూర్ (స) వద్దకు చేరుకోగా, హుజూర్ (స) అబూ తల్హా ! ముందుగా ముందుగా ఆడవారిని గూర్చి, ఆడవారిని గూర్చి అని రెండు సార్లు పలికిరి. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానులు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెల్పిరి. హజ్రత్ అబూ తల్హా రజి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంగారి అభిమానులు. కావున హుజూర్ (స) గారి ప్రాణాలు ముందు వారికి మెవరి ప్రాణాలకు విలువ కనిపించదు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాత్రం వెళ్ళుము ముందుగా మహిళలను కాపాడుము అని ఆదేశించిరి. (ఉస్వాయే హసనా, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 17, పుట 126-127).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మహిళల హక్కులను గూర్చి ప్రసంగిస్తున్న సమయంలో ఈ వాఖ్యమును వినిపించారు.

హజ్రత్ అనస్ రజి మరల ఇలా ఉల్లేకించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్పై దాడి చేసిరి. మేము ఖైబర్ సమీపమునకు చేరుకొని ఇంకా చీకటి వుండగానే ఫజ్ర్ నమాజు సలిపితిమి. అనంతరం నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం స్వారి ఎక్కిరి. హుజూర్ (స) వెనకాల హజ్రత్ అబూతల్హ రజి కూడ స్వారి అయిరి. నేను హజ్రత్ అబూ తల్హా రజి కు తోడుగా వారి వెనుక కూర్చొని ఉన్నాను. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వీధులలో గుర్రాన్ని పరుగెత్తించారు. ఆ సమయంలో నా మోకాలు నబియే కరీం సల్లల్లహు అలైహి వసల్లం తొడకు తుగులుచుండెను. ఇరువురు చాలా సమీపంగా ఉన్నారు. ఆ తరువాత హుజూర్ (స) ఎండవలన గాని, లేదా చల్లటి గాలి కోసమైన గాని తమ తొడపై ఉన్నటువంటి వస్త్రాన్ని తీసివేశారు. అనగా మోకాళ్ళపైకి వస్త్రమును పైకి అనుకొనిరి. ఆ సమయంలో నాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తొడపై ఉన్నటువంటి తెల్లదనం కనిపించ సాగింది. తొడ భాగమనగా ఇక్కడ మోకాళి పై భాగం. హుజూర్ (స) ఖైబర్ నగరములో ప్రవేశించగానే హుజూర్ (స) అల్లాహు అక్బర్ ఖరిబతు ఖైబరు ఇన్నా ఇజ నజల్నా బి సాహతి ఖౌమిన్ ఫసాఅ సబాహుల్ ముంజరీన్ అని పలికిరి. అనగా అల్లాహ్యే అందరికన్న గొప్పవాడు. ఖైబర్ పాడుబడిపోయింది, మేము ఏ జాతివారి మధ్యలో గుడారం వేసినచో వారి ఉదయం చాలా దుర్లభంగా మారుతుంది. అంతకు ముందు మేము వారికి దైవశిక్షను గూర్చి భయపెట్టియున్నాము.

ఇలా హుజూర్ (స) మూడు సార్లు పలికిరి.

మరల హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేకించిరి. ప్రజలు తమ కార్యముల కోసం బయటికి వచ్చినచో వారు వీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని అనసాగిరి. మరల అబ్దుల్ అజీజ్ గారిట్లు తెల్పిరి. మా తోటి వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు ఉచ్చరించునప్పుడు ఖమీస్ అనే పదాన్ని కూడ ఉచ్చరించారు. అనగా ముహమ్మద్ (స) సైన్యం. హజ్రత్ అనస్ రజి మరల ఇట్లు తెల్పిరి. మేము ఖైబర్ నగరాన్ని యుద్ధం చేసి గెలుచుకున్నాము. ఖైదీలను ఒకే చోట చేర్చాము. ఆ సమయంలో అక్కడికి దహియా కల్బి రజి వచ్చి ఓ అల్లాహ్ ప్రవక్తా! ఈ ఖైదీలలో నుండి ఒక మహిళ ఖైదీని నాకు అవ్వగలరా? అని వేడుకొనిరి. అందుకు హుజూర్ (స) వెళ్ళి ఒక మహిళ ఖైదీని తీసుకొనుమని ఆదేశించిరి. వారు రజి హుయ్యా కుమార్తే అయినా సఫియాను తీసుకొనిరి. అందుకు మరొక అనుచరుడు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు దహియకు ఖురైజ మరియు నజీర్ తెగల నాయకుని కుమార్తే సఫియా బిన్త్ హుయ్యాను ఇచ్చారు. సఫియా గారు కేవలం మీకు మాత్రమే యోగ్యురాలు అని విన్నవించుకొనిరి. అందుకు హుజూర్ (స) దహియను మరియు సఫియా రజిలను ఇరువురిని తీసుకొని రమ్మని సూచించిరి. అందుకు వారు సఫియా (రజి)ను తీసుకొనిరాగా, వారి వెంట దహియ రజి కూడ వచ్చారు. అప్పుడు హుజూర్ (స) హజ్రత్ దహియా రజితో ఈ ఖైదీలలో నుండి నీకు నచ్చిన మరొక మహిళ ఖైదీని తీసుకొనుమని అనుమతినిచ్చిరి. హజ్రత్ అనస్ (రజి) ఇలా తెల్పిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఫియా రజికు స్వతంత్రమును కల్పించి ఆ తరువాత వారిని వివాహం చేసుకొనిరి. ఆ సందర్భములో హజ్రత్ సాబిత్ రజి హజ్రత్ అనస్ రజిను ఓ అబూ హంజా! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఎంత మెహర్ను ఇచ్చారు? అని అడుగగా, అందుకు అనస్ రజి ఆం హుజూర్ (స) వారికి స్వతంత్రమును కల్పించి ఆ తరువాత వారిని వివాహ మాడిరని సమాధానమిచ్చిరి. వారికి స్వతంత్రమును కల్పించుటయే వారి మెహర్గా నిర్ణయించబడెను. హుజూర్ (స) మార్గ మధ్యలోనే ఉండగానే హజ్రత్ ఉమ్మే సులైమ్ రజి గారు హజ్రత్ సఫియా రజిను హుజూర్ (స) కొరకు సింగారించిరి. ఆ తరువాత హుజూర్ (స)తో వివాహం జరిగింది. ఆ తరువాత ఆ ప్రయాణంలోనే అప్పగింతలు జరిగాయి. మరల వారిట్లనిరి. మరుసటి రోజు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో మీ వద్ద ఉన్న తినుబండాలను తీసుకరమ్మండని ఆదేశించిరి. ఆ తరువాత హుజూర్ (స) ఒక చర్మపు పరదాను పర్చిరి. కొందరు ఖర్జూర పండ్లు, మరి కొందరు నెయ్యి తీసుకవచ్చిరి. అబ్దుల్ అజీజ్ గారిట్లనిరి. బహుశా నాకు గుర్తు ఉన్నంత వరకు సత్తూ కూడ తీసుకవచ్చారని తెల్పినట్లున్నది. అనుచరులు వాటినన్నింటిని కలిపి సిద్ధం చేయాగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వలీమా విందు నిర్వహించారు. (సహి బుఖారి, కితాబుస్సలాత్, బాబ్ మా జికర్ ఫిఖ్జ్, హదీస్ 371).

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఖిలాను గెలుచుకున్న తరువాత హజ్రత్ సఫియా రజి దహియా రజి భాగమునకు వచ్చిరి. అనుచరులు, అనేక మంది అనుచరులు, ఒక అనుచరుడు కాదు, అనేక మంది అనుచరులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి సఫియా రజి గారిని గూర్చి పొగుడ్తూ, వారి ప్రత్యేకతలను గూర్చి వివరించిరి. ఆపై స్థానము, గౌరవం ప్రకారముగా హజ్రత్ సఫియా రజి మీ కొరకు చాలా అనుగుణమైన వారని, వారిని వివాహం చేసుకొమ్మని హుజూర్ (స)ను అనుచరులు కోరిరి. ఆ క్రమంలోనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ దహియా రజి వద్దకు సందేశము పంపిరి. ఆపై ఏడుగురు సేవకులకు బదులుగా హజ్రత్ సఫియా రజిను కొనుగోలు చేసి వారిని ఉమ్మే సులైమ్ రజి కు అప్పగించిరి. ఫలితముగా హజ్రత్ ఉమ్మే సులైమ్ రజి హజ్రత్ సఫియా రజిను కొన్ని రోజుల వరకు తమ వద్ద ఉంచుకొని ఆ తరువాత పైన తెల్పిన విధముగా వారి వివాహం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిపించారు. (అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 8, పుట 97-98, బెహ్రూత్ 1990).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రోజు అనగా హునైన్ రోజున " మీలో ఎవరైన ఒకరు ఏ అవిశ్వాసినైన హతమార్చునో ఆ అవిశ్వాసుని ధనము, సామాగ్రి హతమార్చిన వారికే లభించును" అని తెల్పిరి. ఆ రోజు హజ్రత్ అబూ తల్హా రజి 20 మంది అవిశ్వాసులను హతమార్చిరి. వారి సామాగ్రి కూడ తీసుకొనిరి. హజ్రత్ ఉమ్మె సులైమ్ రజి వద్ద ఒక కత్తి ఉండడాన్ని హజ్రత్ అబూతల్హా రజి చూచిరి. ఓ ఉమ్మే సులైమ్! ఇదేమిటని అబూ తల్హా రజి వారిని ప్రశ్నించగా అందుకు "అల్లాహ్ ప్రమాణము! ఏ అవిశ్వాసి అయినా నా దగ్గరకు వచ్చినచో దీనితో అతని కడుపు చీల్చాలని నేను సంకల్పించితిని" అని బదులిచ్చారు. హజ్రత్ అబూతల్హా రజి ఈ విషయము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపిరి. అ కథనము సునన్ అబూ దావూద్‌కు చెందినది. (సునన్ అబూ దావూద్, కితాబుల్ జిహాద్, బాబ్ ఫి సలబ్ యఅతిల్ ఖాతిల్, హదీస్ 2718).

హజ్రత్ అనస్ రజి. ఇట్లు తెలిపిరి. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. హజ్రత్ అబూ తల్హా రజి ధ్వని మొత్తం సైన్యములో అధికముగా వినిపించేది. మరికొన్ని కథనములలో వంద మంది లేక వెయ్యి మంది అని కూడ ప్రస్తావన గలదు. అనగా వారి పలుకు చాలా లాషి (బిగ్గర)గా యుండెడిది.(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 4, పుట 286, అనస్ బిన్ మాలిక్ హదీస్ 12119, ఆలముల్ కుతుబ్, బెహ్రూత్ 1998) (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ సంపుటి 4, పుట 261, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2010) (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 383, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ అబూతల్హా రజి హిజ్రి 34వ సం॥లో మదీనాలో మృతి చెందిరి. హజ్రత్ ఉస్మాన్ రజి వారి జనాజ నమాజ్ చదివించిరి. అప్పుడు వారి వయసు 70 సం॥లు. బస్ర వాసుల దృష్టిలో వారొక సముద్ర ప్రయాణములో మృతి చెందినట్లు, మరియు ఒక ద్వీపములో వారు సమాధి చేయబడినట్లు గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 385, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ అనస్ ఇట్లు తెలిపిరి. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితములో హజ్రత్ అబూతల్హా రజి జిహాద్ వలన బలహీనత కలగకూడదని అదనపు ఉప వాసములుండేవారు కాదు. హజ్రత్ అనస్‌రజి ఇంకా ఇట్లు తెలిపిరి. నబీ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తర్వాత ఫితర్ లేదా అజ్‌హా పండుగలు తప్ప మిగతా రోజులలో అబూ తల్హా రజి ఉపవాసము లుండేవారు. అనగా తర్వాత కాలంలో వారు క్రమం తప్పకుండా ఉపవాసములుండేవారు. (సహి బుఖారి, కితాబుల్ జిహాద్ వ స్సీర్, బాబ్ మిన్ అఖ్తరుల్ ఘజ్ ఈ ఆల స్సౌమ్, హదీస్ 2828).

హజ్రత్ అబూతల్హా రజి ఆతిథ్య సంఘటన ఒకటి ఇట్లు గలదు. హజ్రత్ అబూహురైరహ్ రజి ఇట్లు తెలిపిరి. ఒక వ్యక్తి నబీ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చెను. హుజూర్ (స) తమ సతీమణుల వైపు ఒక అనుచరుడిని పంపగా, తమ వద్ద మంచి నీళ్ళు కాకుండా ఏమియు లేదని సమాధానం పంపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అతిథికి ఎవరు భోజనము పెట్టుదురు?అని లేదా ఈ అతిథిని ఎవరు తమ వెంట తీసుకవెళ్ళెదరు ప్రశ్నించిరి. అప్పుడు అన్సార్‌లలో ఒక వ్యక్తి నేను తీసుకవెళ్ళెదనని సమాధానమిచ్చిరి. అలా ఆ వ్యక్తి ఆ అతిథిని తీసుకొని తన భార్య వద్దకు వెళ్ళి, వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అతిథులు. కావున వీరికి మంచిగా మర్యాద చేయగలవు అని సూచించిరి. అందుకు వారి భార్య మన ఇంట్లో కష్టముగా పిల్లలకు సరిపడునంతయే భోజనం గలదు గాని అంతకు మించి ఏమియు లేదని సమాధానమిచ్చెను. అందుకు ఆ అనుచరుడు ముందుగా ఉన్న వాటితో భోజనం సిద్ధం చేయిము, ఆ తరువాత దీపం వెలిగించుము, ఆ తరువాత పిల్లలు రాత్రివేళ భోజనం అని అడినప్పుడు వారికి ఏదో ఒక విధముగా పడుకోబెట్టుమని అని సర్ది చెప్పెను. అందుకు ఆ మహిళ ముందుగా భోజనం సిద్ధం చేసి, ఆ తరువాత దీపంను వెలిగించినది, పిల్లలను ఆకలితోనే పడుకోబెట్టింది. ఆ తరువాత దీపంను సరిచేయుటకు ప్రయత్నించి దీపాన్ని ఆర్పివేసింది. అలా ఆ భార్యభర్తలు అతిథుడి ముందు వారు కూడ కలిసి భోజనం చేస్తున్నట్లు వ్యవహరించారు, కాని వాస్తవానికి ఇద్దరి ప్లేట్లు ఖాళిగానే ఉన్నాయి. ఉదయం కాగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి. హుజూర్ (స) ఇలా తెలిపిరి. ఈ రోజు రాత్రి అల్లాహ్ కూడ హాస్యించెను. మరల ఇట్లనిరి మీ ఇరువురి పని వలన చాలా సంతోషించాడు. పైగా ఈ దైవవాణి అందించెను.

وَيُؤْثِرُوْنَ عَلٰٓى اَنْفُسِهِمْ وَلَوْ كَانَ بِهِمْ خَصَاصَةٌ ۗ وَمَنْ يُّوْقَ شُحَّ نَفْسِهٖ فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ

(హషర్ :10) అనగా వారు తమకు ఇబ్బంది కలిగినను తమ ప్రాణములపై ఇతరులకు ప్రాధాన్యతనిత్తురు. లోభితనము నుండి దూరముంచబడిన వారే సఫలమగుదురు. (సహి బుఖారి కితాబుల్ మనాకిబ్ అల్ అన్సార్ బాబ్ ఖౌలుల్లాహ్ వ యూసరూన అలా అన్‌ఫుసిహం. హదీస్ 3798) (ఉమ్దతుల్ ఖారి, షరహ్ సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్ సంపుటి 16, పుట 364, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001).

హజ్రత్ అనస్ రజి మరల ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి వెంట్రుకలు తీయించుకున్నప్పుడు హుజూర్ (స) వెంట్రుకలలో నుండి కొన్ని వెంట్రుకలను తీసుకున్న వారిలో హజ్రత్ అబూ తల్హా రజి మొదటి వారు. (సహి బుఖారి, కితాబుల్ వజూ..... హదీస్ 171).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెల్పిరి. హజ్రత్ అబూ తల్హా రజి హజ్రత్ ఉమ్మే సులైమ్ రజితో " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నెమ్మదిగా మాట్లాడటంను నేను విన్నాను. బహుశా హుజూర్ (స)కు ఆకలి వేస్తుందని నేను భావించాను. మీ తినడానికి ఏమైనా ఉన్నాయా?" అని అడిగిరి. అందుకు హజ్రత్ ఉమ్మేసులైమ్ (రజి) ఉన్నవని సమాధానమిస్తూ కొన్ని జొన్నే రొట్టేలను తీసుకొని వచ్చిరి. ఆ తరువాత వారు తమ చున్నిని తీసుకొని, దాని అంచుకు రొట్టెలను చుట్టి, నాకు ఇచ్చిరి. ఆ చున్ని యొక్క రెండవ భాగం నా శరీరానికి చుట్టారు. ఆ తరువాత వారు నన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు పంపిరి. హజ్రత్ అనస్ రజి ఇలా తెల్పిరి. నేను ఆ రొట్టె ముక్కలను తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోగా, హుజూర్ (స) మస్జిద్‌లో కూర్చొని యుండిరి. హుజూర్ (స) తో పాటు మరి కొందరు వ్యక్తులు కూడ ఉన్నారు. నేను హుజూర్ (స) ప్రక్కన నిలబడగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను చూస్తూ అబూ తల్హా నిన్ను పంపినాడా? అని ప్రశ్నించిరి. అందుకు నేను అవునని సమాధానమివ్వగా, తినడానికి ఏమైన ఇచ్చి పంపినాడా? అని మరల ప్రశ్నించిరి. అందుకు నేను అవునని సమాధానమిచ్చాను. అప్పుడు హుజూర్ (స) తమ వెంట ఉన్న వారిని పదండి భోజనం చేద్దాం అని పిలిచిరి. హుజూర్ (స) ఆ రొట్టెలను తీసుకోవడానికి బదులు ఆ వ్యక్తులను కూడ హుజూర్ (స) తమ వెంట తీసుకొచ్చిరి. హుజూర్ (స) ఆ భోజనాన్ని తీసుకొని బయలుదేరగా, నేను హుజూర్ (స) కన్న ముందుగా నడవడం ప్రారంభించాను. హజ్రత్ అబూ

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

దుఆ ఆశించువారు: Darga sb, jamat Ahmadiyya Vizag

తల్హా వద్దకు చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇటువైపే వస్తున్నట్లు తెలిపాను. హజ్రత్ అబూ తల్హా రజి ఇలా అనిరి. ఉమ్మే సులైమ్ ! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతిథులను తీసుకొని వస్తున్నారు. వారికి సరిపడునంత ఆహారం మన వద్ద లేదు కదా! కొన్ని రొట్టెలు ఉండగా నేను వాటిని పంపినాను కదా!, వాటిని కూడ తీసుకొని వస్తున్నారు. వారిట్లనిరి. అల్లాహ్ మరియు అతని ప్రవక్త బాగుగా ఎరుగును. హజ్రత్ అబూ తల్హా రజి ఎదురు వెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసినారు. ఆ తరువాత హుజూర్ (స) త్వరత్వరగా ఇంటికి వెళ్ళారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనిరి. ఓ ఉమ్మే సులైమ్ నీ వద్ద ఉన్న ఆహారంను తీసుకురా!. వారు రొట్టెలను తీసుకవచ్చిరి. అప్పుడు ఆ రొట్టెలను ముక్కలు ముక్కలు చేయమని ఆదేశించిరి. ఫలితముగా ఆ రొట్టెలను ముక్కలు ముక్కలు చేయడం జరిగింది. ఆపై హజ్రత్ ఉమ్మే సులైమ్ నెయ్యిని ఇచ్చారు. ఆ నెయ్యిని కూరగా వాడుకున్నారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రొట్టె ముక్కలపై దుఆ చేసిరి. ఆ తరువాత అల్లాహ్ తాలా శుభములు ప్రసాదించెను. ఆ తరువాత హుజూర్ (స) పది మందిని లోనికి ప్రవేశించుటకు అనుమతి నిచ్చిరి. వారికి అనుమతి న్వివడం వలన వారు తమ కడుపు నిండా భోజనం చేశారు. ఆ తరువాత వారు బయటికి వెళ్ళారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో పది మందికి లోనికి ప్రవేశించుటకు అనుమతినిచ్చిరి. వారికి అనుమతించినందున వారు కూడ లోపలికి ప్రవేశించి కడుపు నిండి భుజించి, బయటికి వచ్చారు. ఆ తరువాత మరల హుజూర్ (స) మరో పది మందికి లోనికి వచ్చుటకు అనుమతినిచ్చిరి. వారు లోనికి వెళ్ళి కడుపు నిండా భోజనం చేసి తిరిగి బయటికి వచ్చారు, ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో 10 మందికి లోనికి వెళ్ళుటకు అనుమతినిచ్చిరి. వారు కూడ లోనికి వెళ్ళి కడుపు నిండా భోజనం చేసి బయటికి వచ్చారు. మొత్తానికి అక్కడ ఉన్నవారందరు భుజించారు. వారు అందరు కలసి సుమారు 70 నుండి 80 మంది వరకు గలరు. (సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, బాబ్ ఎలామాత్ నబువ్వత్ ఫిల్ ఇస్లాం. హదీస్ 3578).

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రి దుఆల శుభములను గూర్చి మనకు ఇక్కడ తెలుస్తుంది. ఈ కథనము ఆ కోవకు చెందినదే.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించారు: మదీనాలోని అన్సార్‌లలో అందరి కంటే ఎక్కువ ఖర్జూర తోటలు హజ్రత్ అబూ తల్హా రజికు ఉండేవి. వారికి అన్నిటి కంటే ఎక్కువ మస్‌జిద్ ముందట వున్నటు వంటి బీరహా నామము గల తోట ఇష్టముండెను. అందులోకి నబీ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పుడప్పుడు వచ్చి పోయేవారు. దానిలో వున్న పరిశుభ్రమైన నీటిని వారు సేవించే వారు. హజ్రత్ అనస్ రిజ. ఇట్లనే వారు. ఈ సూక్తి لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ (ఆలే ఇమ్రాన్: 93) అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించు నంత వరకు అవతరించినప్పుడు హజ్రత్ అబూతల్హా రజి నిలబడి ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! అల్లాహ్ తాలా لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ అని ఆదేశించినాడు. మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించు నంత వరకు . నా ఆస్తిలో నాకు అత్యంత ప్రీతికరమైనది బీరహా తోట. కావున దానిని నేనిప్పుడు దానము చేయుటకు సిద్ధముగా వున్నాను. అల్లాహ్ తఆలా దానిని స్వీకరించును, అది నిధిగా పనికి వచ్చునని నేను ఆశిస్తున్నాను. కావున అల్లాహ్ తఆలా తెలిపిన అనగా మీకు తోచిన విధంగా దానిని ఎక్కడైనా ఖర్చు చేయండి. బదులుగా వారిట్లనిరి. చాలా మంచిది. ఇది లాభమునిచ్చు ధనము. సదా వుండునట్టి ధనము. నువ్వు చెప్పినది నేను విన్నాను. కావున నువ్వు నీ సమీప బంధువులలో దీనిని పంచిపట్టవలెనని నేను భావిస్తున్నాను. అందుకు అబూ తల్హా రజి ఓ రసూలుల్లాహ్! (స) మీరు చెప్పినట్లుగానే నేను ఆచరించెదను అని తెల్పిరి. ఆపై అబూతల్హా రజి హుజూర్ సల్లం ఆదేశము మేరకు ఆ తోటను తమ సమీప. చిన్నాన పిల్లలలో దానిని పంచి పెట్టిరి. (సహి బుఖారి, కితాబుల్ వసాయ, ..హదీస్ 2769).

హజ్రత్ అబూతల్హా రజి. నకు మరో సత్కారము కూడ లభించినది. అనగా ఆcహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము మేరకు వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఒక కుమార్తె మృతి చెందగా ఆమెను సమాధి చేయుటకు సమాధిలో దిగి కుమార్తె పవిత్ర దేహమును సమాధిలో దించిరి.

(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్...... హదీస్ 1285).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా ఉల్లేఖించిరి. ఒకసారి మదీనా వారికి ఒక్కసారిగా భయాందోళన కల్గింది. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ తల్హా రజి గుర్రముపై స్వారి కాగా అది నెమ్మదిగ నడవడం ప్రారంభించింది. లేదా నెమ్మదిగా పరుగెత్తుతుంది అని తెల్పిరి. ఆ తరువాత హుజూర్ (స) తిరిగి వచ్చాక హజ్రత్ అబూ తల్హాతోహుజూర్ (స) ఇట్లనిరి. నీ గుర్రము చాలా వేగంగా పరుగెత్తుతుంది. ఆ తరువాత ఆ గుర్రానికి సాటిగా మరేలాంటి గుర్రము లభించలేదు. (సహి బుఖారి , కితాబుల్ జిహాద్ వస్సిర్... హదీస్ 2867).

హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో కలిసిపోతుండేవారు. మా తమ్మునితో హుజూర్ (స) హాస్యముగా ఇలా అనేవారు. ఓ అబూ ఉమైర్! నీ నుఘైర్ ఏమింది?. అబూ హుమైర్ ఒక పిచుకను పెంచుకున్నాడు. నుఘైర్ అనగా పిచుక. అది చనిపోయింది. దాని వలన చాలా బాధపడుతుండేవాడు. బహుశా అది ఎగిరిపోయి ఉండవచ్చును లేదా చనిపోయి ఉండవచ్చును. మొత్తానికి హాస్యముగా మా తమ్మున్ని ఆట పట్టించేవారు. ఆ కారణం చేత ఆ బాలుడిని ఆట పట్టించేవారు. నమాజ్ సల్పిన తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అధికముగా మా ఇంటికి వచ్చేవారు. వారి కోసం మేము ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన దుప్పటిని పర్చుమనేవారు. తరువాత ఆ దుప్పటిపై వారు కూర్చునేవారు. కొన్ని సందర్భములలో మేము ఆ దుప్పటి శుభ్రం చేసి పర్చగా, హుజూర్ (స) నమాజ్ కోసం నిలబడేవారు. మేము కూడ హుజూర్ (స) వెనుక నమాజ్ చదవడం ప్రారంభించేవారము. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ అదబ్, బాబ్ అల్ మజాఅ. హదీస్ 3720) (సహి బుఖారి , కితాబుల్ అదబ్, బాబ్ అల్ కునియ్యత్ లిల్‌సబి వ ఖబల ఇన్ యూలిదు లిర్రిజల్ హదీస్ 6203).

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇట్లనిరి. అబూ తల్హా రజి కుమారుడు అబ్దుల్లాహ్ జన్మించెను. అబ్దుల్లాహ్‌కు తల్లి తరపున సోదరుడు ఆ బాలుడిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవెళ్ళెను. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమపై పంచె కప్పుకొని తమ ఒంటెకు గుర్తులు పెట్టుచుంటిరి. నీ దగ్గర ఖర్జూరము లున్నవా? అని హుజూర్ (స) నన్ను అడిగితిరి. ఉన్నాయని నేను సమాధాన మిచ్చితిని. నేను కొన్ని ఖర్జూరములు వారికి అందించితిని. వాటిని వారు తమ నోట్లో వేసుకొని వాటిని గట్టిగా నమిలిన తర్వాత వాటిని బాలుని నోరు తెరిచి అతని నోట్లో వేసిరి. బాలుడు వాటిని పీల్చడం మొదలు పెట్టెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

అన్సార్‌కు ఖర్జూరములు చాలా ఇష్టమున్నవి. అనగా ఖర్జూరములు బాలునికి కూడ నచ్చినవి. అతని పేరు అబ్దుల్లాహ్ అని వారు నామకరణం చేసిరి.

(సహి ముస్లిం కితాబుల్ అదబ్, బాబ్ ఇస్తజాబు,...... హదీస్ 2144).

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెల్పిరి. హ్రజత్ అబూ తల్హా కుమారుడు అస్వస్థకు గురి అయ్యెను. హ్రజత్ అబూ తల్హా ఏదో పనిపై బయటికి వెళ్ళేను. ఇంతలో అతని కుమారుడు మృతి చెందెను. హ్రజత్ అబూతల్హా ఇంటికి చేరుకోని తన భార్యను కుమారుడు ఎలా ఉన్నాడని అడిగెను. హ్రజత్ ఉమ్మే సులైమ్ రజి అతడు గతంలో కంటే ఎక్కువ విశ్రాంతితో ఉన్నాడని తెల్పినది. ఆ తరువాత వారు రాత్రి భోజనం చేశారు. వారి భార్య కూడ భోజనం చేసింది. రాత్రి గడిచిన తరువాత కుమారుడు మరణించినాడని, అతనిని తీసుకెళ్ళి సమాది చేసి రమ్మని తెలిపారు. కావున హ్రజత్ అబూ తల్హా రజి ఉదయం వేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియజేశారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సంతానం కొరకు దుఆ చేశారు. ఆ తరువాత వారికి మరల ఒక కుమారుడు జన్మించెను. (సహి ముస్లిం కితాబుల్ అదబ్, ...హదీస్ 2144)

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. ఒక విశ్వాసి ప్రాణాలు అర్పించినను వాస్తవానికి అది అంత గొప్ప కార్యమేమి కాదు. మరల వారు (రజి) ఇట్లు తెల్పిరి. గాలిబ్‌ను గూర్చి ప్రజలు అతడు మద్యం సేవించేవాడా? కాదా? అని చర్చించుకుంటారు. హుజూర్ (రజి) ఇలా తెల్పిరి. కాని అతడు నాకు బంధువగును. నేను మా అమ్మమ్మ ద్వారా, మేనత్తల ద్వారా అతడు మద్యం సేవించేవాడని విన్నాను. ఒక త్రాగుబోతు కూడ ఈ విధముగా పలికాడు.

జాన్ ది దీ హుయీ ఉసీ కి థీ – హఖ్ తో యే హై కే హఖ్ అదా న హువా.

అనగా ఒకవేళ మనం దైవ మార్గంలో ప్రాణాలు అర్పించినచో ఏమైంది?. ఈ ప్రాణాలు కూడ అతడు ఇచ్చినవే కదా!. కావున దేవుని ఆదేశాన్ని పాటించుటలో ఒకవేళ ప్రాణము పోయినచో అది గొప్ప త్యాగమేమి కాదు. ఎందుకనగా ఆ ప్రాణాలు కూడ అతనిచ్చినవే. ఒకరి న్యాసాన్ని తిరిగి అతనికి ఇచ్చివేయడం గొప్ప త్యాగము అనబడదు. మరల వారు రజి ఇలా తెల్పిరి. హదీసులలో ఒక అనుచరురాలి కథనము గలదు. ఇది ఉమ్మే సులైమ్ గారిదే. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆమె భర్త అబూతల్హా కు ఒక ఇస్లామీ సేవ కార్యక్రమము కొరకు పంపిరి. వారి కుమారుడు అనారోగ్యముతో వుండెను. కావున వారికి కూడ సహజ పరంగా వారి కుమారుడిని చింతన ఉండేది. ఆ అనుచరులు ప్రయాణములో వుండగానే వారి బాలుడు మృతి చెందెను. వారు తిరిగి వచ్చినప్పుడు తల్లి బాలుని మృతదేహంపై గుడ్డ కప్పి వేసెను. ఆమె స్నానం చేసి, అత్తరు రుద్దుకొనెను. చాలా ఉత్సాహముతో తమ భర్తకు స్వాగతం పలికెను. వారు రాగానే బాలుని పరిస్థితి గురించి ప్రశ్నించిరి. చాలా ప్రశాంతంగా వున్నాడని ఆమె సమాధానిమచ్చెను. కావున వారు భోజనము చేసిన భార్యాభర్తలు ప్రత్యేకంగా కలుసుకొనిరి. అనంతరం వారి సతీమణి వారితో ఇట్లడిగెను. నేను మీతో ఒక విషయము అడగదలచితిని. సరే అని భర్త అనెను. భార్య ఇట్లడిగెను. ఒక వ్యక్తి తన న్యాసము ఒకరి వద్ద పెట్టి కొంత కాలము తర్వాత తిరిగి తీసుకోదలచినచో అతనికి తిరిగి ఇవ్వవలెనా లేదా? ఒకరి న్యాసము తిరిగి ఇవ్వని అవివేకుడు ఎవడుండునని భర్త సమాధానమిచ్చెను. నేను న్యాసము తిరిగి ఇస్తున్నానని అతనికి కనీసం బాధైనా కలుగ వచ్చునని భార్య అనెను. ఆ వస్తువు అతనిది కానప్పుడు దానిని తిరిగి ఇచ్చుటలో అతనికి బాధ ఎందుకు కలుగు నని భర్త అనెను. అప్పుడు భార్య ఇట్లనెను. అల్లాహ్ తఆలా న్యాసమైన మన బాలున్ని అల్లాహ్ తఆలా మనతో తిరిగి తీసుకొనెను అని తెల్పిరి. ఇది ఆ కాలపు మహిళలకు ఉన్నటు వంటి ధైర్యం. కావున ప్రాణాలు అర్పించడం ఒక ప్రత్యేకత కాదు. ప్రత్యేకించి విశ్వాసులకు ఇదొక సాధారణ విషయం. (ఉపన్యాసం జల్సా సాలాన. లాహెూర్ 1948, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 21, పుట 53-54).

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ వలన అల్లాహ్ తఆలా వారిని ఎంతౌనో సత్కరించెను. అన్సార్‌లోని ఒక వ్యక్తి కథనము ప్రకారము హ్రజత్ అబూ తల్హా రజి. కు తర్వాత తొమ్మండు గురు పిల్లలు జన్మించిరి. వారందరు పవిత్ర ఖుర్ఆన్ ఖారీలుగా పేరు గాంచిరి.

(సహి బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ ..... హదీస్ 1301)

ఆసిమ్ అహవాల్ ఇట్లు తెల్పిరి. నేను నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి పాత్ర హ్రజత్ అనస్ (రజి) వద్ద చూశాను. అందులో పగుళ్ళు వచ్చాయి. హ్రజత్ అనస్ రజి దానిని వెండితో జోడించారు. ఆ పాత్ర ఎంతో అందముగా, చూడ ముచ్చటగా ఉండెను. హ్రజత్ అనస్ రజి ఇలా తెల్పిరి. నేను ఆపాత్రలో నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను అనేక సార్లు నీళ్ళు త్రాగుచుండగా చూశాను. ఇబ్నే సీరైన్ ఇట్లనిరి. ఆ పాత్ర ఇనుప తీగలతో చుట్టి ఉండెను. హ్రజత్ అనస్ రజి ఇనుప తీగలతో గాకుండా వెండి లేదా బంగారు తీగలతో దానిని చుట్టాలని భావించెను. కాని హ్రజత్ అబూ తల్హా రజి వారితో ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసుకున్న ఆపాత్రకు ఎలాంటి మార్పులు చేర్పులు చేయకుము అని తెల్పిరి. అందు వలన వారు తమ ఆలోచనలను వదలివేసిరి. (సహి బుఖారి కితాబుల్ అష్రబ... 5638)

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ ఇట్లనిరి. నేను హ్రజత్ అబూతల్హా రజి. అన్సారి, హ్రజత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్, హ్రజత్ ఉబై బిన్ కాబ్‌నకు మద్యము పోస్తుంటిని. ఇంతలోనే ఒక వ్యక్తి మద్యము నిషేధించ బడెనని ప్రకటించెను. హ్రజత్ అబూతల్హా రజి. అతని మాట వినగానే ఇట్లనిరి. ఓ అనస్! ఈ కుండలను పగుల గొట్టుము. నేను ఆ కుండల క్రింద భాగమున రాయి కొట్టి వాటిని పగులగొట్టితినని హ్రజత్ అనస్ అనిరి. (సహి బుఖారి కితాబుల్ అఖ్‌బార్.....7253).

హ్రజత్ అనస్ బిన్ మాలిక్ రజి ఇలా తెల్పిరి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన సమయంలో మదీనాలో కేవలం ఒక వ్యక్తి లహద్ సిద్దం చేసేవారు, మరొక వ్యక్తి చక్కటి సమాదిని ఏర్పాటు చేసేవారు. అనుచరులు ఇట్లనిరి. మనం ముందు అల్లాహ్‌తో ఇస్తిఖారా చేద్దాము, ఆ తరువాత ఇరువురిని పిలిపించెదము. ఇరువురిలో ఎవరైతే ఆలస్యముగా వచ్చెదరో మనం వారిని వదిలి వేయుదుము. అనగా ముందుగా వచ్చేవ్యక్తితోనే మనం పని చేయుంచుకుందాము అని నిర్ణయించుకొనిరి. కావున ఇరువురికి కబురు చేయగా, లహద్ వ్యక్తి ముందుగా వచ్చెను. అందుకు అనుచరులు నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి లహద్ చేయించిరి. దీని వివరణలో అల్లామా బుసీరి ఇలా వ్రాసిరి. లహద్ సమాదిని చేసినది హ్రజత్ అబూ తల్హా రజిగారు, చక్కటి సమాదిని తయారు చేసేవారు హ్రజత్ అబూ ఉబైదహ్ బిన్ జరాహ్ రజి.

(సునన్ ఇబ్నే మాజా, హదీస్ 1557) (షరాహ్ సునన్ ఇబ్నే మాజా సంపుటి 1, పుట 617, ) ఇది వారి పూర్తి చరిత్ర.







(2వ పేజి తరువాత) ఈ వ్యక్తి (అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) వాగ్దత్త ఇమామ్ కాదు, అతడు వేరే, వీరి తర్వాత త్వరలో అవతరించునని వారనిరి. కాని వారి ఈ సమాధానము కూడ పసలేని, నిరాధారమని ఋజువైనది. ఎందుకనగా మరో ఇమామ్ అయినచో హదీసు భావము ప్రకారము శతాబ్దపు ఆరంభములో రావలసియుండెను. కాని శతాబ్దములోని పదిహేను సంవత్సరములు గడిచిపోయినవి. ఎటువంటి ఇమామ్ ఇంత వరకు అవతరించలేదు. ఇప్పుడు వీరి తరపున అంతిమ సమాధానమేమనగా వీరు అవిశ్వాసులు. వీరి పుస్తకములను చూడకుము. వీరితో సమావేశము కాకూడదు. వీరి మాటలు ప్రభావితము చేయును కనుక వీరి మాటలను వినకుము. కాని ఎంత గుణపాఠం పొందవలసిన విషయమిది. ఆకాశము కూడ వారికి విరుద్ధముగా మారినది, భూమి ప్రస్తుత పరిస్థితి కూడ వారికి వ్యతిరేకముగా మారెను. ఇది ఎంత అవమానము. ఒక వైపు ఆకాశము వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిచ్చుచున్నది, మరో వైపు శిలువ విజయము వలన భూమి కూడ సాక్ష్యమిచ్చుచున్నది.

(జరూరతుల్ ఇమామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 13 పుట 507-509)

మరో చోట వారిట్లనిరి. "మా కొరకు సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్ష్యమైనది. వందలాది మంది దానిని తిలకించి మా జమాఅత్‌లో ప్రవేశించినారు. ఈ సూర్య, చంద్ర గ్రహణము వలన మాకు సంతోషము కలుగగా మా వ్యతిరేకులకు అవమానము కలిగినది. మేము మహ్దీగా ప్రకటించిన తర్వాతి ఈ సందర్భమున సూర్య, చంద్ర గ్రహణము సంభవించి, అరబ్ దేశములలో దాని నామ రూపాలు బహిర్గతము కాకూడదని వారు ఆశించిరని ప్రమాణము చేసి చెప్పగలరా? వారి కోరికకు విరుద్ధముగా ప్రత్యక్షమైనందుకు నిస్సందేహముగా వారి హృదయములు బాధపడి వుండవచ్చును. ఇందులో తమ అవమానమును చూడవచ్చును.

(అన్వారుల్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 9 పుట 33)

ఇప్పుడు నేను పలు అనుచరుల సంఘటనలను ప్రస్తావింతును.

హజ్రత్ గులాం ముహమ్మద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు తెలిపిరి. మా గ్రామములో మొదట బద్రుద్దీన్ నామము గల ఒక మౌల్వీ గారుండేవారు. నేను మౌల్వీ బద్రుద్దీన్ గారి గృహము ముందట నిలిచియుండగా పగలు సూర్య గ్రహణము సంభవించెను. సుబ్‌హానల్లాహ్ మహ్దీ గారి లక్షణములు ప్రత్యక్షమైనవి, వారి ఆగమన సమయము వచ్చినదని మౌల్వీ గారనిరి. అనంతరం కొద్ది కాలము గడిచిన తర్వాత మౌల్వీ గారు అహ్మదీ అయిరి. మౌల్వీ గారు చాలా విధేయులు, సత్యస్వభావికులు, సత్కార్యులై యుండిరి. వారు ఒక సంవత్సరం కష్టపడి తమ తల్లిదండ్రులు, భార్యను అహ్మదియ్యా జమాఅత్‌లో చేర్పించిరి.

(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ మత్బూఅ సంపుటి 6 పుట 305,306 - కథనము హజ్రత్ మిర్జా గులాం ముహమ్మద్ గారు (రజి) తండ్రి అలీ బఖ్ష్ గారు సక్న ఖాదిర్‌ఆబాద్ జిల్లా అమృత్సర్)

లాలియాఁ నివాసి హాఫిజ్ ముహమ్మద్ హయాత్ గారు ఒక వ్యాసము "లాలియాఁలో అహ్మదియ్యత్" వ్రాసిరి. అందులో ఇట్లు వ్రాసిరి. సూర్య, చంద్ర గ్రహణము వలన హృదయములలో శ్రద్ధ కలిగినది. అదే విధముగా క్రీ.శ. 1894లో సూర్య, చంద్ర గ్రహణ సంకేతము పూర్తి అయినందున ఇమామ్ మహ్దీ అవతరించినారు, ప్రళయ దినము సమీపించుచున్నదనే ఆసక్తి ప్రజలలో ఏర్పడినది. ఇప్పుడు ప్రళయ దిన సమయము సమీపించినందున ఏమి జరుగునోనని ప్రజల హృదయాలలో ఆందోళన మొదలైనట్లు కథనము ద్వారా తెలియును. ఆ కాలములో ఈ సంకేతముల ప్రస్తావన అధికముగా జరుగుచుండెను. హాఫిజ్ ముహమ్మద్ లఖూఖి గారు తమ పుస్తకము 'ఇహ్వాలుల్ ఆఖిరహ్' లోని తమ పంజాబీ పద్యములో ఇమామ్ మహ్దీ అవతరణ సంకేతములను ప్రస్తావించిరి. ఇటులనే లాలియాఁలోని ఒక పీఠాధిపతి, సూఫి కవి మియాఁ ముహమ్మద్ సిద్దీఖ్ లాలి గారు కూడ తమ పద్యములో ఇవే సంకేతములను ప్రస్తావించి యుండిరి. (అనగా ఈ సంకేతముల గురించి వ్రాసిరి.) పదమూడవ రాత్రి చంద్రునికి, 27వ రోజున సూర్యునికి గ్రహణము సంభవించును. 27 అని వ్రాసినారు. 28న సూర్యునికి అని వ్రాయవలెను. పంజాబీ పద్యపు అనువాదమిది. ఈ సంకేతముల గురించి ఇంటింటా ప్రచారము జరుగుచుండెను. సాధారణ ప్రజలలో వర్తమాన ఇమామ్ కొరకు ఆసక్తి యుండెను. ఈ పరిస్థితులలో మౌలానా తాజ్ మహ్మూద్ గారు, ఇతర పలు సజ్జనులు ఉమ్మడి సలహాతో ఒక బృందమును ఏర్పరచుకొని మహ్దీ అలైహిస్సలాంను దర్శించి, వాగ్దత్త మహ్దీ గురించి వివిధ కథనములలో ప్రస్తావించబడిన మొత్తం సంకేతములను శ్రద్ధగా పరిశీలించుటకు ఖాదియాన్ ప్రయాణించాలని నిర్ణయించుకొంటిరి. తద్వారా ఆయా సంకేతములు పూర్తి అయినచో బైఅత్ చేయవచ్చును. ఈ బృందములో ఎన్నుకోబడిన మొదటి ముగ్గురి పేర్లు ఇట్లు గలవు. షేఖ్ అమీరుద్దీన్ గారు, మియాఁ సాహెబ్ దీన్ గారు, మియాఁ ముహమ్మద్ యార్ గారు. ఈ బృందము కాలి నడకతోనే ఖాదియాన్‌కు సంకల్పించెను. ఖర్చుల కొరకు అప్పటి నాణెము ప్రకారము కేవలము ఒకటిన్నర రూపాయలే యుండెను. (కొన్ని కథనములలో ఇద్దరు వ్యక్తులతో కూడిన బృందము యుండెను. కేవలము మియాఁ సాహెబ్ దీన్ గారు, షేఖ్ అమీరుద్దీన్ గారు. ఏది ఏమైనప్పటికి వీరిద్దరి వద్ద కేవలము ఒకటిన్నర రూపాయలే యుండెను.) మార్చి నెల. గోధుమ పంటకు సమయమయ్యెను. వీరు కాలినడకనే రోజు పది, పన్నెండు మైళ్ల ప్రయాణము చేసేవారు. ఆకలి అయినప్పుడు వ్యవసాయదారులతో పండిన గోధుమలు తీసుకొని వరిని ఏన్నుకొని భుజించి పూట గడుపుకునే వారు. ఏదేని గ్రామము, నివాసము సమీపములో యున్నచో అక్కడే నిద్రించేవారు. వందలాది మైళ్ల దూరము ప్రయాణించి (ఈ ప్రయాణము సుమారు 150, 175 మైళ్ల దూరముండవచ్చును.) ఈ ఇద్దరు మిత్రులు (కొన్ని కథనముల ప్రకారము ముగ్గురు మిత్రులు) బటాలా సమీపమునకు చేరుకోగా అక్కడ మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారి శిశువులు అడ్డుపడిరి. వారితో ఖాదియాన్ దారి అడిగిరి. ఖాదియాన్ వెళ్లే ఉద్దేశము వారడిగిరి. ఉద్దేశము తెలుసుకొని ఖాదియాన్ వెళ్లకూడదని వారి శిశువులు నివారించి, నవూజుబిల్లాహ్! మహ్దీగా ప్రకటన చేసిన వ్యక్తి అసత్యుడని వారనిరి. అతడు ఒక్క ప్రకటన కాదు, ఏడు ఏడు ప్రకటనలు చేసినాడు. మీరు ఏ ఏ ప్రకటనను విశ్వసింతురు. కనుక ఇక్కడి నుండే తిరిగిపొమ్ము. ఇది విని షేఖ్ అమీరుద్దీన్ గారిట్లు సమాధానమిచ్చిరి. (నిరక్షరాస్యులు అయినను మంచి సమాధానమిచ్చిరి) అతడు ఏడు విభిన్న ప్రకటనలు చేసినను అతడు సత్యవంతుడే. అతడింకా ప్రకటనలు చేయవలసి యున్నది. తమ స్థోమత ప్రకారము నిదర్శనము వారిట్లు ఇచ్చిరి. ఇక్కడ మీరు ఏడుగురు వ్యక్తులున్నారు. నేను ఒక్కడినే. మీరందరు నాతో పోటీ పడగా అందరిని నేను ఓడించినచో నేను ఒక్కడినా ఏడుగురు వ్యక్తులనా. అనగా ఏడుగురిపై భారమయ్యెను. వర్తమాన ఇమామ్ ప్రపంచములోని వివిధ మతములను ఎదురించవలసి యున్నది. కనుక వారింకా ప్రకటనలు చేయుదురు. అప్పుడు వారందరు అవాక్కయిరి. తర్వాత ఇట్లనిరి. బాబు మీరు మా దారిన పొమ్ము. కాని దారి మాత్రం చూపలేదు.

వారిట్లనిరి. కొంత దూరము ముందుకు మేము వచ్చినాము. ఒక సిక్కు వ్యక్తి చాయె కొట్టు యుండెను. అతడు చాయె మొ॥ చేసెను. బిస్కట్లు అందించెను. షేఖ్‌గారు బటాల్వీ గారి శిశువుల సంఘటన, వ్యవహారము సిక్కుకు చెప్పిరి. అందుకు అతడు విచారము వ్యక్తము చేసెను. అనంతరం ఆ సిక్కు నేను మీకు దారి చూపుతానని అనెను. మీరు తప్పక ఖాదియాన్ పోగలరు. అతడు తన ప్రకటనలో సత్యుడని తెలియుచున్నది. (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి) మరల ఇట్లనెను. మాకు మిర్జా గారు తెలుసు. ఆ సిక్కు చాలా దూరము వచ్చి నేరుగా ఖదియాన్ వెళ్లే దారి చూపెను. అప్పుడు ఖాదియాన్‌కు తారు రోడ్డు లేకుండెను. వీరిద్దరు మిత్రులు ఖాదియాన్ చేరుకున్నప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మస్జిద్ ముబారక్‌లో కూర్చొని యుండిరి. సమావేశము జరుగుచుండెను. కొందరు అహ్మదియేతర విద్యావంతులు, పీఠాధిపతులు ఆ సమావేశములో కూర్చొని యుండగా హజ్రత్

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

అఖ్దస్ సంభాషించుచు వారి ప్రశ్నలకు సమాధానములు ఇచ్చుచు, రచించుచుండిరి. పరోక్షముగా అంశమును హృదయములో ఎవరో అందించుచున్నట్లు ఒక వైపు రచించుచు, కలము నడుపుచు మరో వైపు సమావేశములో కూర్చున్న వారితో సంభాషించుచుండిరి. కలము ఆగేది కాదు. కనుక ఇది కూడ ఒక సంకేతముగా మారెను.

ఈ మిత్రులను హుజూర్‌నకు పరిచయం చేసిరి. షేఖ్ గారిట్లు వేడుకొనిరి. హుజూర్ మేము లాలియాఁ నుండి వచ్చినాము. లాలియాఁ ఎక్కడున్నదని హుజూర్ అడిగిరి. (చాలా మందికి తెలుసు కావచ్చు తెలియని వారికి చెప్పుచున్నాను. లాలియాఁ రబ్వా నుండి ఎనిమిది మైళ్ల దూరములో యున్నది. ఇప్పుడు ఒక పెద్ద పట్టణముగా మారినది. అప్పుడు ఆ కాలములో అక్కడి నుండి వచ్చిరి.) అప్పుడు భేరాకు చెందిన హజ్రత్ హకీమ్ నూరుద్దీన్ గారు ఉపస్థితులై యుండిరి. అందుకే లాలియాఁ వారికి తెలిసియుండెను. హుజూర్ కడానా, లక్‌బార్‌నకు సమీపములో లాలియాఁ యున్నదని వారనిరి. అందుకు హుజూర్ అవునవును, ఆ లక్, లాలి అనిరి. (ఎందుకనగా వారు లాలి పద్యము వినియుండిరి. అందుకే తెలుసు కావచ్చు) హుజూర్ వీరు మా పొరుగు వారని హజ్రత్ హకీమ్ నూరుద్దీన్ గారనిరి. షేఖ్ గారు, సాహెబ్ దీన్ గారు నిరక్షరాస్యులు అయినందున వారిట్లనిరి. హుజూర్ మేము కూడ (పంజాబీలో) వారి పొరుగువారము. అనంతరం మొత్తం ప్రయాణ పరిస్థితులు, సంఘటనలను హుజూర్ ముందు ప్రస్తావించిరి. బటాల్వీ గారి శిశువుల సంఘటన విని హుజూర్ ఇట్లనిరి. చూడుము ఇతడొక నిరక్షరాస్యుడు. ఇతడు ఎటువంటి సమాధానమిచ్చెను. మాట్లాడకుండా చేసెను. ఇతడికి ఎవరు నేర్పించినారు. అల్లాహ్ నేర్పెను. ఈ పదములను హుజూర్ మూడు సార్లు ప్రవచించిరి. మీరు కొన్ని రోజులు మా వద్ద వుండగలరని హుజూర్ వారితో అనిరి.

మూడు రోజుల వరకు వీరు హుజూర్ సమావేశములో పాల్గొనిరి. హుజూర్ వెంట నడకకు కూడ పోయేవారు. లాలియాఁ విద్యావంతులు చెప్పిన సంకేతములను కూడ పరిశీలించిరి. పూర్తి అగుచుండగా తమ కనులతో వాటిని తిలకించిరి. తిరుగు ప్రయాణము కంటే ముందు మస్జిద్‌నకు వచ్చి హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం (తన మహ్దీకి అందించాలని ఆదేశించిరి) సలాం అందించి బైఅత్‌నకు వేడుకొనిరి. బదులుగా ఇంకా కొన్ని రోజులు మా వద్ద వుండగలరని హుజూర్ తెలిపిరి. ఇది విని షేఖ్ గారు కంటతడి పెట్టుకొని తమ పాదములను ముందుకు జరిపి ఇట్లు వేడుకొనిరి. హుజూర్ ఇంత దూరము వలన మా పాదములు వాచిపోయినవి. ఇంత కష్టమును మేము భరించినాము. మేము మిమ్ములను నిజమైన మహ్దీగా గుర్తించినాము. జీవితము సహకరించునో లేదో తెలియదు. కనుక మా బైఅత్ ఆమోదించగలరు. అప్పుడు మస్జిద్ ముబారక్‌లో వారు ప్రత్యక్ష బైఅత్ చేసిరి.(మాఖూజ్ అజ్ మాహ్నామా అన్సారుల్లాహ్ రబ్వా జూన్ 1995 పుట 32-34)

హజ్రత్ ఖాజి అక్బర్ రజియల్లాహు అన్హు గారి గురించి అసదుల్లాహ్ ఖురైషీ గారిట్లు వ్రాసిరి. "హజ్రత్ ఖాజి రజియల్లాహు అన్హు గారు అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించక ముందు అహ్లెహదీస్‌లో యుండిరి. హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లమీ గారితో అనుబంధముండెను. తమ ప్రాంత ఇమామ్‌గా యుండిరి. ఆ ప్రాంత ప్రజల విద్యా, బోధన పనిలో నిమగ్నమైయుండగా సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ఆకాశమున ప్రత్యక్షమైనది. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం అవతరణ కాలము సమీపించినందును విషయము వారికి ముందే తెలిసియుండెను. సూర్య, చంద్ర గ్రహణ గొప్ప సంకేతము ప్రత్యక్షమైన విషయము వారి శిశువులు, వ్యక్తులలో ప్రస్తావనకు వచ్చెను. నేను 'ముంగా' గారి నోట ఈ విషయము విన్నానని వారి మునిమనుమడు బషీర్ అహ్మద్ తెలిపిరి. మేము మౌల్వీ గారితో చదువుచుండగానే సూర్య, చంద్ర గ్రహణ సంకేతము రమజాన్‌లో ప్రత్యక్షమైనది. ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం ప్రత్యక్షమైనందున వారిని అన్వేషించవలెనని ఖాజీ గారనిరి. ఆ రోజులలో చార్‌కోట్ నివాసులు వస్తు, సామాగ్రి కొనుగోలు కొరకు జీలమ్ వెళ్లేవారు. ఈ కార్యమును ఖాజీ గారు జీలమ్ వెళ్ళే వారికి అప్పగించిరి. అనగా వారు హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ జిహ్లమీ గారితో సమావేశమై సూర్య, చంద్ర గ్రహణము ప్రత్యక్షమైనందున ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం గురించి మార్గదర్శనము చేయగలరని అడిగి రావలెను. కనుక వారు మౌల్వీ గారితో సమావేశమైరి. హజ్రత్ మౌల్వీ గారు కొన్ని పుస్తకములు ఒక ఉత్తరము హజ్రత్ ఖాజీ గారికి పంపిరి. ఉత్తరము, పుస్తకములు అందకముందే వారొక సత్యస్వప్నము చూచిరి. ఎవరో ఒకరు వారికి మూడు పుస్తకములు చదువుటకు ఇచ్చిరి. వాటిలో మొదటి పుస్తకము చదువుటకు తెరవగా అందులో అసభ్యత నిండియుండెను. అందులో నుండి దుర్వాసన వచ్చు చుండెను. కనుక వారు ఆ పుస్తకమును పారవేసిరి. తర్వాతి రెండు పుస్తకములు తెరవగా వాటి నుండి కాంతి కిరణాలు వెలువడుచుండెను. హజ్రత్ మౌల్వీ బుర్హానుద్దీన్ రజియల్లాహు అన్హు గారు పంపిన పుస్తకములు అందగా వారి సత్యస్వప్నము ఇట్లు పూర్తి అయ్యెను. హజ్రత్ మౌల్వీ గారు పంపిన పుస్తకములలో ఒక పుస్తకము హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనల ఖండనలతో కూడినదై యుండెను. మొదట వారు దానినే చదవడం ప్రారంభించిరి. అందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గురించి బాధాతప్త పదములను చూచి, దానిని చదవడం వదిలి, పార వేసిరి. ఇతర రెండు పుస్తకములు. ఉత్తరము చదివినప్పుడు వాటిని తమ సత్యస్వప్నము ప్రకారము పొందిరి. కనుక మరింత పరిశోధించుటకు సిద్ధమైరి. కనుక మరింత పరిశోధన కొరకు ముగ్గురు సభ్యులను ఖాదియాన్ పంపిరి. ఆ ముగ్గురు సభ్యులు ఖాదియాన్ వచ్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తముపై బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. ఈ బృందము కూడ ఖాదియాన్ చేరుకోగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ వారిని నివారించెను. వీరు ముగ్గురు తిరిగి పోయే బదులు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడికి చేరుకొని అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసిరి. ఇక్కడ మరో చెప్పుకోదగ్గ విషయమేమనగా కథనములలో వచ్చినట్లు ప్రతి ఒక్కరితో జరిగినట్లే వీరితో జరిగెను. ఈ బృందము బటాలా చేరుకోగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ వారిని అడ్డుకొనిరి. కొంత మర్యాదలు కూడ చేసిరి. మీరు అనవసరముగా అనేక రోజులు ప్రయాణించి బాధలు భరించి ఖాదియాన్ వెళ్లుచున్నారు. మీరు సుదూర ప్రాంతములో యుంటున్నందున మీకీ విషయము తెలియదు. మిర్జా గారి వ్యాపారమంతా బూటకమే. అందుకే మీరు తిరిగి వెళ్లిపోగలరు. మౌల్వీ గారు ఇలా చెప్పడమే కాక నగర శివారు వరకు వచ్చి వదిలి పోయిరి. వారితో విడిపోయిన తర్వాత తిరిగి వెళ్లిపోయే బదులు వీరు ముగ్గురు ఖాదియాన్ చేరుకొనిరి. అక్కడికి చేరుకొని అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసిరి. అనంతరం ఖాజీ గారు మొదట ఉత్తరము ద్వారా బైఅత్ చేసి, తర్వాత ఖాదియాన్ చేరుకొని ప్రత్యక్షముగా బైఅత్ చేయు అదృష్టము పొందిరి.(మాఖూజ్ అజ్ తారీఖె అహ్మదియ్య జమ్మూ,కాశ్మీర్ రచన అసదుల్లాహ్ ఖురైషీ గారు పుట 57-59)

హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత ఖాజీ మౌలా బఖ్ష్ గారు నవా తహ్‌సీల్ జిల్లా జాలంధర్‌లో ప్రముఖ అహ్లె మదీస్ ఉపన్యాసకులుగా యుండిరి. సూర్య, చంద్ర గ్రహణ సంకేతము ప్రత్యక్షమైనప్పుడు వారొక ఖుత్బాలో ఇట్లు స్పష్టముగా తెలిపిరి. పవిత్ర రమజాన్ నెలలో 13, 28వ తేదీలలో చంద్ర గ్రహణము, సూర్య గ్రహణము సంభవించినవి. ఇది ఇమామ్ మహ్దీ అవతరణ సంకేతములలో ఒకటి. కనుక ఇమామ్ మహ్దీ


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

ఎప్పుడు, ఎక్కడి నుండి ప్రత్యక్షమగునో మనము నిరీక్షించవలెను. ఈ ఖుత్బా ఎంతో ప్రభావము చూపెను. (హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తాత) ఖాజీ మౌలా బఖ్ష్ గారు స్వయముగా స్వీకరించే అవకాశము పొందలేదు. కాని వారి పెద్ద కుమారుడు అనగా హజ్రత్ మౌలానా అబుల్ అతా జాలంధరి గారి తండ్రి మియాఁ ఇమాముద్దీన్ గారికి ప్రకటనకర్త విషయము తెలియగా కొంత మేరకు చదివి, గ్రహించిన తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బలపరచి బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి.(మాఖూజ్ అజ్ మాసపత్రిక అల్‌ఫుర్ఖాన్ అక్టోబర్ 1967. సౌజన్యము మాసపత్రిక అన్సారుల్లాహ్ రబ్వా మే 1994 పుట 84)

హజ్రత్ గులాం అహ్మద్ ముజ్తబా రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు తెలిపిరి. "క్రీ.శ.1901లో నేను హాంకాంగ్‌లో ఉద్యోగము చేయుచున్నప్పుడు దుర్రె సమీన్‌ను నేను చూచినాను. సవరణకర్త అవతరణ కొరకు కాలము యాచించుచుండెను. విద్యావంతులలో ఏర్పడిన విభేదాల తీరును చూచి ఆయా విభేదముల నుండి ప్రతి వివేకి విసిగిపోయి ఒక సవరణకర్త అన్వేషణలో యుండెను. దుర్రెసమీన్ చూచి ఈ వ్యక్తి సత్యుడైనచో అదృష్టమే లేనిచో ఈ వ్యక్తి అసత్యములో హద్దులు దాటెనని నేనోక నిర్ణయానికి వచ్చియుంటిని. (ఇది ఎంతో గొప్ప పుస్తకము) ఇంతలోనే 'ఇజాల ఔహామ్' ను కూడ నేను దర్శించితిని. కాని హాంకాంగ్‌కు ఎవరు పంపినారో తెలియదు. నేను 'ఇజాల ఔహామ్' ను మొత్తం చదివినాను. ఈ పద్ధతిలోనే నేను 'ఇజాల ఔహామ్' గురించి ఇమామ్ మస్జిద్ హాంకాంగ్‌తో సంభాషించినాను. ఖసీదహ్ నీమతుల్లాహ్ వలియుల్లాహ్ ఫార్సీ ఇమామ్ మస్జిద్ హాంకాంగ్ వద్ద యుండెను. దానిని చదవడంతో మహ్దీ అవతరణ కాలము సమీపములో యున్నదని మాకు చాలా సహాయము లభించెను. నా స్వర్గీయ తండ్రి పఖీహ్‌గా యుండిరి. రమజాన్‌లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు మహ్దీ అలైహిస్సలాం జన్మించినారని నా తండ్రి గారనిరి.(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ మత్బూఅ సంపుటి 7 పుట 116 – కథనము హజ్రత్ గులాం ముజ్తబా గారు (రజి) సక్న రసూల్‌పూర్ తహ్‌సీల్ ఖారియాఁ జిల్లా గుర్దాస్‌పూర్)

మౌలానా ఇబ్రాహీమ్ బఖాపూరి రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. "ఒక తండ్రి కొడుకులిద్దరు మౌల్వీ అబ్దుల్ జబ్బార్ గారి వద్దకు వెళ్లి ఇమామ్ మహ్దీ అవతరణ కొరకు సూర్య, చంద్ర గ్రహణ ప్రస్తావమున్న హదీసు సరియైనదేనా ? అని ప్రశ్నించిరి. మౌల్వీ గారిట్లు తెలిపిరి. హదీసు సరియైనదే. కాని మీరు మిర్జా గారి ప్రకటన మోసములో చిక్కుకోడూడదు. ఎందుకనగా వారు దీనిని తమ ప్రకటనకు సాక్ష్యముగా ప్రవేశపెట్టుచున్నారు. వాస్తవానికి ఈ హదీసు ప్రకటనకు సాక్ష్యముగా కాక ఇమామ్ మహ్దీ పుట్టుక గురించి గలదు. తండ్రి ఇట్లనెను. మౌల్వీ గారు! నేను మీతో ప్రశ్నించిన విషయమునకు మీరు సమాధానమిచ్చినారు. అది ఎవరిని బలపరచునో అను విషయమిట్లు గలదు. నా జీవితమంతా వాజ్యములలో గడిచినది. నేను దావా చేయనంత వరకు ప్రభుత్వము నన్ను సాక్ష్యము తీసుకరావలెననలేదు. ఇదే పరిస్థితి మిర్జా గారిది. వారి ప్రకటన ముందుగానే యున్నది. ఇప్పుడీ సూర్య, చంద్ర గ్రహణములు వారి ప్రకటనకు సాక్ష్యముగా నిలిచినవి. అందుకు మౌల్వీ గారు మౌనం వహించిరి. తండ్రీ కొడుకులిద్దరు తమ ఇంటికి తిరిగి పోయిరి".(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ మత్బూఅ సంపుటి 8 పుట 4 – కథనము హజ్రత్ మౌలానా ఇబ్రాహీమ్ గారు బఖాపూరి)

సయ్యద్ నజీర్ హుసేన్ షాహ్ గారిట్లు తెలిపిరి. "సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు నేను  నా గృహములోనే యుంటిని. ఇది హజ్రత్ మిర్జా గారి సత్యమునకు నిదర్శనమని మా తండ్రి గారనిరి. ఈ విషయము నన్ను ప్రభావితము చేసినందున నాకు బైఅత్ చేయు అనుగ్రహము కలిగినది".(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ మత్బూఅ సంపుటి 10 పుట 237 – కథనము హజ్రత్ సయ్యద్ నజీర్ హుసేన్ షాహ్ (రజి) ఘటాలియాఁ, జిల్లా సియాల్కోట్)

అనంతరం స్వీకరించే అనుగ్రహము కూడ లభించినది.

సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షాహ్ గారిట్లనిరి. "ఆ కాలములో ముస్లిములు నాశనమైనారను విషయము అందరి నోట వినబడేది. ఇది పదమూడవ శతాబ్ది చివరి కాలము. కనుక హజ్రత్ ఇమామ్ మహ్దీ అవతరించే కాలమిది. వారి తర్వాత హజ్రత్ ఈసా కూడ అవతరింతురు. కనుక ఆ సమయము సమీపించుచున్నది, సూర్య, చంద్ర గ్రహణము కూడ హజ్రత్ మహ్దీ కాలమునకు ప్రత్యేకమైనది. అది సంభవించినది. హజ్రత్ తల్లి గారు ఆ మహ్దీ, ఈసా అవతరణను ఎంతో సంతోషముతో ప్రస్తావించేవారు".(రిజిస్టర్ రివాయాత్ సహాబా ఘైర్ మత్బూఅ సంపుటి 11 పుట 142-143- కథనము హజ్రత్ సయ్యద్ జైనుల్ ఆబిదీన్ వలియుల్లాహ్ షాహ్ (రజి) సక్న సహాలా జిల్లా రావల్పిండి)

ఈ విధముగా మొత్తం కుటుంబమునకు అహ్మదియ్యత్ స్వీకరించే అనుగ్రహము అల్లాహ్ ప్రసాదించెను.

హజ్రత్ మిర్జా అయ్యూబ్ బేగ్ గారిట్లనేవారు. "రమజాన్ నెలలో సూర్య, చంద్ర గ్రహణము సంభవించే భవిష్యవాణి దారె ఖుత్నీ మొ॥ హదీసులలో మహ్దీ సంకేతముగా ప్రస్తావించబడినది. క్రీ.శ. 1894లో రమజాన్ నెలలో మొదట చంద్ర గ్రహణము సంభవించినది. అదే రమజాన్‌లో సూర్య గ్రహణము సంభవించే రోజులు సమీపించినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి ఈ గ్రహణ సంకేతమును తిలకించుటకు, సూర్య గ్రహణ నమాజ్ చదువుటకు సోదరులిద్దరు కలిసి లాహోర్ నుండి రాత్రి 11.00 గం॥లకు బటాలా చేరుకొనిరి. మరుసటి రోజు ఉదయాన్నే సూర్య గ్రహణము సంభవించవలసి యుండెను. (ఈ నవ యువకులకు ఎంత ఆసక్తి యుండెనో చూడగలరు.) తీవ్ర గాలి వీచుచుండెను, మేఘాలు కమ్ముకొని మెరుపులు పడుచుండెను. గాలి వ్యతిరేక దిశలో వీచుచున్నందున కనులలో దుమ్ము పడుచుండెను. (బటాలా నుండి ఖాదియాన్‌కు కాలి నడకన పోవుచుండిరి.) పాదములు కదులుట కష్టమైనది. మెరుపు మెరిచినప్పుడే దారి కనిపించేది. వారి వెంట వారి ప్రాంత మిత్రుడు మౌల్వీ అబ్దుల్ అలీ గారు కూడ యుండిరి. (మొత్తం ముగ్గురుండిరి.) ఏది ఏమైనప్పటికి రాత్రికి రాత్రి ఖాదియాన్ చేరుకోవాలని అందరు సంకల్పించిరి. (అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి సూర్య గ్రహణ నమాజ్ చదవాలని ఆశించిరి.) ముగ్గురు కలిసి దారిలో నిలిచి ఎంతో దుఃఖముతో ఇట్లు దుఆ చేసిరి. భూమ్యాకాశముల అధినేత అయిన ఓ అల్లాహ్! మేము నీ బలహీన దాసులము. నీ మసీహ్‌ను దర్శించుటకు వెళ్లుచున్నాము. మేము కాలినడకన ప్రయాణము చేయుచున్నాము. చలి పెడుతుంది. నీవే మమ్ములను కరుణించి దారిని సులభతరం చేయుము. ఈ వ్యతిరేక (అనగా వ్యతిరేకముగా వీచుచున్న) గాలిని నివారించుము. దుఆలోని తుది పదము ముగియకముందే గాలి దిశ మార్చుకొనెను. గాలి ముందటి నుండి వీచే బదులు వెనుక నుండి వీచడం మొదలైనది. ప్రయాణములో సహాకరించినది. (అనగా వెనుక ఎంత వేగముగా వీచినదనగా వారి ప్రయాణము సులభతరమైనది. అడుగులు సులభముగా పడడం మొదలైనవి.) గాలిలో లేచి పోవుచున్నామని అనిపించుచుండెను. కొద్ది సమయములోనే నదీ వరకు చేరుకున్నాము. ఇక్కడ కొన్ని చినుకులు పడడం మొదలైనవి. నదీ సమీపమున ఒక గుడారముండగా అందులోకి వెళ్లినాము. ఆ రోజులలో గుర్దాస్‌పూర్ జిల్లా అధిక రోడ్లపై దోచుకునేవారు. నిప్పు రాజేసి చూడగా గుడారము ఖాళీగా యుండెను. అందులో రెండు మొద్దులు, ఒక ఇటుక పడి యుండెను. ప్రతి ఒక్కరు ఒక్కొక్కటి తల క్రింద పెట్టుకొని నేలపై నిద్రకు ఉపక్రమించిరి. కొద్ది సమయము తర్వాత నిద్ర లేచి చూడగా నక్షత్రములు కనిపించుచుండెను. ఆకాశము స్పష్టముగా యుండి, మబ్బులు, గాలి దుమారము నామారూపాల్లేకుండా పోయెను. వెంటనే బయలు దేరి (రమజాన్ నెల కాబట్టి) సెహ్రీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహములో చేసిరి. ఉదయం హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కలిసి గ్రహణ నమాజు చదివిరి. మౌల్వీ ముహమ్మద్ అహ్సన్ అమ్రూహి గారు మస్జిద్ ముబారక్

**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని  వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా  గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 05 MAR 2020 Issue No. 10.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

పైన నమాజ్ చదివించిరి. సుమారు మూడు గం॥ ఈ నమాజ్ మొ॥ (నమాజ్, ఖుత్బా) కార్యములు కొనసాగినవి. అనేక మిత్రులు అద్దములపై దవాతు వేసుకొని గ్రహణము చూడడంలో నిమగ్నమై యుండిరి. ఇంకా అల్ప ఎర్రదనము అద్దముపై మొదలు కాగానే గ్రహణము మొదలైనదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఒకరు తెలిపిరి. వారు ఆ అద్దము తిలకించగా చాలా అల్పముగా కనిపించెను అనగా అప్పుడే గ్రహణము మొదలయ్యెను. ఈ గ్రహణమును మనము చూచినాము కాని ఇంత అల్పముగా వున్నందున ప్రజలు దీనిని తిలకించలేరు, కనుక ఈ గొప్ప సంకేతము సందేహాస్పదమగునని హుజూర్ అనిరి. హుజూర్ అలైహిస్సలాం చాలా సార్లు దానిని ప్రస్తావించిరి. కాని కొద్ది సమయములోనే ఆ సూర్యుని చీకటి అనగా గ్రహణము పెరగసాగెను. తుదకు సూర్యుని అధిక భాగము చీకటిమయమయ్యెను. నేడు మేము స్వప్నములో ఉల్లిగడ్డ చూచినాము. దీని అర్థము దుఃఖము. ఆరంభములో అల్పముగా యున్నందున కొంత బాధ కలిగెను. కాని చివరలో అల్లాహ్ సంతోషము చూపెనని హుజూర్ అనిరి".(అస్హాబె అహ్మద్ సంపుటి 1 పుట 92-94 కథనము మిర్జా అయ్యూబ్ బేగ్ (రజి) గారు)

మౌల్వీ గులాం రసూల్ గారిట్లనిరి. "క్రీ.శ.1894లో సూర్య, చంద్ర గ్రహణము సంభవించినప్పుడు నేను లాహోర్‌లో మౌల్వీ అబ్దుల్ మన్నాన్ గారితో తిర్మిజీ షరీఫ్ చదువుచుంటిని. విద్యావంతుల ఆందోళన, చింతన నా హృదయమును ప్రభావితము చేసెను. విద్యావంతులు ప్రజలను మభ్యపెట్టుచున్నను ఈ నిజమైన సంకేతమును చూచి ప్రజలు వేగంగా హజ్రత్ అఖ్దస్ వైపు ఆకర్షితులైదురని అంతర్గతంగా భయపడుచుండిరి. హాఫిజ్ ముహమ్మద్ లఖూఖె గారు ఆ రోజులలో మూత్ర పిండములోని రాళ్ళ శస్త్ర చికిత్సకు లాహోర్ వచ్చియుండిరి. నేను కూడ వారి సేవలో హాజరైనాను. వారిని ప్రజలిట్లడిగిరి. మీరు మీ పుస్తకము "ఇహ్వాలుల్ ఆఖిరహ్"లో ఈ సంకేతమును స్పష్టముగా వ్రాసిరి. ప్రకటనకర్త హజ్రత్ మిర్జా గారున్నారు. ఈ సంకేతమును తనకు సాక్ష్యముగా నిర్ణయించుచున్నారు. మీరీ విషయములో ఏ అభిప్రాయమును అవలంభింతురు ?. వారిట్లనిరి. నేను తీవ్ర అనారోగ్యముతో బాధపడుచున్నాను. కోలుకుకున్న తర్వాత ఏమైనా చెప్పగలను. కాని నా కుమారుడు అబ్దుర్రహ్మాన్ ముహియుద్దీన్ హజ్రత్ మిర్జా గారి వ్యతిరేకత నుండి నివారించుచున్నాను. అల్లాహ్ రహస్యములు విచిత్రముగా నుండును. కాని వారు కోలుకోలేదు. త్వరలోనే మృతి చెందిరి. (రచయిత ఇట్లనిరి) ఈ విషయములతో నేను హజ్రత్ అఖ్దస్ సత్యము గురించి పూర్తి నమ్మకముతో యుంటిని. కాని హదీస్ విద్యను పూర్తి చేసుకొనుటకు అమృత్సర్ వెళ్లియుంటిని. అక్కడ రెండు మూడు సంవత్సరములు యుండి హదీస్ విద్య పూర్తి చేసుకొని దారుల్ అమాన్ వచ్చి హజ్రత్ అఖ్దస్ బైఅత్ చేసే అనుగ్రహము పొందినాను".(అస్హాబె అహ్మద్ సంపుటి 10 పుట 178 కథనము హజ్రత్ మౌల్వీ గులాం రసూల్ రాజేకి (రజి) గారు)

హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ గారు ఖాదియానీ ఇట్లు తెలిపిరి. "క్రీ.శ.1894 రమజాన్ నెలలో మహ్దీ ఆఖిరుజ్జమాన్ అవతరణ గురించి ప్రఖ్యాత సంకేతము సూర్య, చంద్ర గ్రహణము పూర్తి అయినది. ఆ దృశ్యము నేటికి నా కనుల ముందు గలదు. మా ప్రధానోపాధ్యాయులు మాస్టర్ మౌల్వీ జమాలుద్దీన్ గారు ఈ సంకేతము పూర్తి అయినప్పుడు మహ్దీ ఆఖిరుజ్జమాన్‌ను ఇక అన్వేషించాలని పాఠశాల గది లోపల మొత్తం తరగతిని ఉద్దేశించి (అనగా తరగతి ముందట) ప్రసంగించిన ఆ పదములు నా చెవులలో నేటికి మ్రోగుచున్నవి. వారి రాకకు చెందిన అతి ముఖ్య సంకేతము పూర్తయినందున వారు తప్పక ఒక గుహలో అవతరించి యుండవచ్చును. నేను కూడ తరగతిలో యుంటిని. ఆ గది, స్థానము, బాలుల గుంపు ఇంకా నా కనుల ముందు గలదు. మౌల్వీ గారు కూర్చొని చెప్పిన కుర్చి, హస్తము గట్టిగా కొట్టి ఈ వార్త వినిపించిన ఆ బల్ల దైవాస్థానములో మౌల్వీ గారు సాక్ష్యమిచ్చినారని తప్పక సాక్ష్యమిచ్చును. స్వయముగా ఈ వార్త వినిపించినను స్వీకరించకుండానే తుది శ్వాస విడిచిరి. (భాయి అబ్దుర్రహ్మాన్ గారిట్లనిరి) 'మహ్దీ ఆఖిరుజ్జమాన్' అను పదము నా చెవులకు ఇంకా పరిచయము కాకుండెను. వారొక "గుహలో జన్మించుట', వారి 'అవతరణ పెద్ద సంకేతము' ఈ పదములు నా కొరకు మరింత విచిత్రముగా యుండెను. నేను మిడిల్ విద్యార్థిని. స్వభావములో అన్వేషించే అలవాటు యుండెను. సిగ్గు, గౌరవము వలన ఉపాధ్యాయునితో అడగలేక పోయినాను. తుదకు తోటి విద్యార్థులతో ఈ సమస్యకు పరిష్కారము కనుగొన్నాను. వారు కొనసాగుచున్న తమ విశ్వాసము, అభిప్రాయము ప్రకారము విషయమంతా వివరించిరి. నా హృదయములో ఏర్పడిన ప్రభావములు, ఈ కథనములను విని నా ఆధ్యాత్మికతలో పెరుగుదల వచ్చిన విషయములిట్లు గలవు. (8వ తరగతి విద్యార్థి ఆలోచన ఎంత చురకుగా యుండెను చూడగలరు.)

ఒకటి: 13 వందల సం॥ల క్రితం ఒక సంఘటన గురించి తెలుపుట, అది మిత్రులు, శత్రులు అందరికి తెలియుట, నిర్ణీత సమయమున పూర్తి అగుట.

రెండవ విషయము: నాకు ఆలోచన కలిగినదేమనగా ఈ సంఘటన మానవ ప్రయత్న ఫలితము కాదు. మానవ వశములో లేని ఆకాశమునకు చెందినది. మానవుని ఎటువంటి జోక్యము ఇందులో లేదు. మూడవ విషయము: మహ్దీ ఆఖిరుజ్జమాన్ అవిశ్వాసమును దూరము చేయవలసి యుండెను. ఇస్లాంను పెంచుట, ముస్లిం సైన్యమును సిద్ధము చేసి అవిశ్వాసులను ఖడ్గముతో అంతము చేయవలసి యుండెను. ముస్లిముల విజయముల ఆలోచన. నాలుగవ విషయము: దుఆ, దాని వాస్తవికత, దేవుడు దాసుల అభ్యర్థనను వినుట, ఆమోదించుట. ఎందుకనగా ఈ సమాజ సజ్జనులు మహ్దీ ఆఖిరుజ్జమాన్ కొరకు దుఆలే చేసినారు. తుదకు అవి ఆమోదించబడినవి. ఐదవ విషయము: ఈ విషయములు ఇస్లాం సత్యమునకు స్పష్టమైన, గట్టి నిదర్శనములు. ఇస్లాం ధర్మమే అల్లాహ్‌కు ప్రియమైనది, అల్లాహ్ వరకు చేర్చు ధర్మము.

ఈ ఐదు విషయములు సున్నితముగా నా హృదయమును ప్రభావితము చేసినవి. ఈ సంఘటన నా విశ్వాసమునకు ప్రగతి, తాజాదనము అందించగా అధ్యాత్మికతను పెంచెను. నేను మహ్దీ ఆఖిరుజ్జమాన్‌ను పొందుటకు వ్యాకులమైతిని. అతన్ని పొందుటకై నాకు దుఆ చేయు అలవాటైనది. నేను రాత్రి జాగారము, పగలు వ్యాకులమయ్యేవాడిని. పిన్న వయస్కుడైనను మహ్దీ ఆఖిరుజ్జమాన్ అన్వేషణ ఆలోచనలో నేను తెలియకుండానే నిర్మానుష్య భవనములలోకి వెళ్లి అరిచి, అరిచి, అనేక సార్లు విలపించుచు ఆ పవిత్ర ఉనికిని పొందుటకు కోరికలు కోరేవాడిని. (అస్హాబె అహ్మద్ సంపుటి 9 పుట 11-13 కథనము హజ్రత్ భాయి అబ్దుర్రహ్మాన్ ఖాదియానీ (రజి) గారు) తుదకు అల్లాహ్ దుఆలను ఆమోదించెను, స్వీకరించే అనుగ్రహము పొందిరి. ఇంకా కొన్ని సంఘటనలు గలవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక అనుచరడు హజ్రత్ షేఖ్ నసీరుద్దీన్ గారు క్రీ.శ.1858లో సికందర్ పూర్, జిల్లా జాలంధర్‌లో జన్మించిరి. ఒక స్వప్నము వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయు అనుగ్రహము పొందిరి. అహ్లె హదీస్ పక్షమునకు చెందియుండిరి. కాని మనశ్శాంతి లేకుండెను. మస్జిదులలో ఉలమాల ద్వారా భవిష్యవాణీల ప్రఖ్యాత పుస్తకము 'ఇహ్వాలుల్ ఆఖిరహ్' విని, ఇదే కాలములో అతడు రావలసియున్నదని హృదయము సాక్ష్యమిచ్చేది. మరెందుకు రావడం లేదు. ఇదే విధముగా ఒక రోజు మస్జిద్‌లో నమాజ్ చదువుచుండిరి. ఒక మౌల్వీ గారు తన తొడలపై చెయ్యి కొట్టుకుంటూ సూర్య, చంద్ర గ్రహణమును ప్రస్తావించుచు భవిష్యవాణి ప్రకారము గ్రహణము సంభవించినందున ఇప్పుడు ప్రజలు మిర్జా గారిని విశ్వసింతురని అనుచుండిరి. వారి (అనగా షేఖ్ నసీరుద్దీన్ గారి) చెవిలో ఈ విషయము పడగానే మౌల్వీ గారు ఏమంటున్నారు ? అని ఆందోళన మరింత పెరిగినది. భవిష్యవాణి పూర్తి అయినచో చాలా ఆనందకర విషయము. వారు ఎంతో బాధ, దుఃఖముతో ఓ దయామయుడైన అల్లాహ్! నీవే నాకు దారి చూపుమని దుఆ చేయడం మొదలు పెట్టిరి. అల్లాహ్ మార్గదర్శనము చేసెను.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz